సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శనివారం 1 నవంబర్ 2025 17 పేజీలు
సూర్య 19వ వసంతంలోకి

## శిథిలమైన
# పాత పంచాయతీ భవనాలు

### - భయం గుప్పిట్లో ఉద్యోగులు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కనపర్తి, వల్బాపూర్ గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది శిథిలమైన పాత భవనంలో విధులు నిర్వర్తించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భవనం ఎప్పుడు కూలిపోతుందో అనే భయంతో వారు నిత్యం ఆందోళన చెందుతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా ఈ సమస్యకు పరిష్కారం లభించకపోవడం బాధాకరం.



### - సంవత్సరాలుగా అసంపూర్తిగా కొత్త నిర్మాణం...



కొత్త గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం ప్రారంభించినప్పటికి రెండున్నర సంవత్సరాలు గడిచినా అది అసంపూర్తిగానే మిగిలిపోయింది. దీనికి ప్రధాన కారణం ఆర్జీఎస్ ఫండ్ కింద 20 లక్షల వ్యయంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులను మంజూరు చేయగా కనపర్తి జీపి కి 6 లక్షలను విడుదల చేసింది. ఈ సొమ్ముతో కాంట్రాక్టర్ అభివృద్ధి పనులు చేపట్టాడు. కానీ మిగతా నిధులు మంజూరు కాకపోవడంతో ఆ కాంట్రాక్టర్ పనులను (మిగతా 2లో)

## కల్వల ప్రాజెక్ట్ పునరుద్ధరణకు
# తక్షణ చర్యలు తీసుకోవాలి

### - తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్

**సూర్య, శంకరపట్నం**

కల్వల ప్రాజెక్ట్ పునరుద్ధరణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. శంకరపట్నం మండలంలోని కల్వల గ్రామంలో శుక్రవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పర్యటించారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)





# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### - భూ భారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా ఆకస్మికంగా పర్యటించారు. ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాలు, (మిగతా 2లో)

# రైతుకు పరిహారం మాటల్లో కాదు.... చేతల్లో చూపండి

### - మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్

2లో

**సూర్య, హుజురాబాద్**





## భారతదేశాన్ని సంఘటితం చేయడంలో
# సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు

### - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

### - రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం విజయవంతం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారతదేశాన్ని సంఘటితం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని కరీంన గర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కొనియాడా రు. భారత దేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, 'రాష్ట్రీయ ఏక్తా దివస్' (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కిలోమీటర్ల 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం విజయవంతమైంది. ముఖ్య అతిథులుగా కేంద్ర ప్రభుత్వము ప్రధానం చేసే కేంద్ర (మిగతా 2లో)





### భారతదేశాన్ని సంఘటితం చేయడంలో

# సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు

**(మొదటి పేజీ తరువాయి)**

సాహిత్య అవార్డు గ్రహీత, రాష్ట్ర ప్రభుత్వం అందించే కాళోజి అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్ , దాశరథి అవార్డు గ్రహీత అన్నవరం దేవేందర్ పాల్గొన్నారు. జాతీయ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పరుగులో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని జాతీయ సమైక్యత పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ "యూనిటీ ఇన్ డైవర్సిటీ" (భిన్నత్వంలో ఏకత్వం) మన దేశ గొప్పతనమని, ఇది మన సంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.దేశ ఐక్యత, సమగ్రత కోసం పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. 'రన్ ఫర్ యూనిటీ' వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత పట్ల చైతన్యం పెరుగుతుందని సీపీ పేర్కొన్నారు. మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించి, యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించినప్పుడే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా కరీంనగర్ నగరంలో జాతీయ ఐక్యతా స్ఫూర్తి, దేశభక్తి వెల్లివిరిశాయని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, కమీషనరేటులోని అన్ని విభాగాల పోలీసు అధికారులు , వివిధ కళాశాల విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుకు పరిహారం మాటల్లో కాదు.... చేతల్లో చూపండి

**సూర్య, హుజురాబాద్**



మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం పరిహారం ఇవ్వడం మాటలు కాకుండా చేతల్లో చూపాలని, నష్టపోయి న వారి పంటకు రూ. 25,000, పత్తికి 40 వేలు నష్టపరిహారం ఇవ్వాలని మాజీ మంత్రి మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం రాత్రి హుజురాబాద్ మండలం జూపాక, రాంపూర్ గ్రామాలలో ఆయన పర్యటిం చారు. తుఫాన్ వల్ల నష్టపోయిన రోడ్లను పరిశీలించారు. వరి పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికలు చేసినప్పటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లుగా తెలంగాణ ప్రభుత్వం తీసుకోకపోవడం వల్ల మన దగ్గర ఎక్కువ నష్టం జరిగిందన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన ప్రాంతాలను పర్యటించి వారి బాధలను తెలుసుకుంటే తీవ్రమైన మనోవేదనలో వారు ఉన్నారని అన్నారు. తుఫాను కారణంగా రాష్ట్రంలో అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయని, కోసిన పంటలు వాన నీటికి కొట్టుకు పోయాయని, కోతకు సిద్ధంగా ఉన్న వరి పొలాలు ఇసుకమేట వేశాయని, కొన్ని ప్రాంతాల్లో నీటిలో మునిగిపోయాయని అన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం మొక్కుబడిగా నష్టపరిహారం కాకుండా వారికి రూ. 25,000, పత్తికి రూ. 40,000 నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు.

**- శ్రీ వర్షిత కుటుంబానికి పరామర్శ....**

ఇటీవల వంగర గురుకులంలో ఆత్మహత్యకు పాల్పడిన శ్రీ వర్షిత కుటుంబాన్ని మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ సందర్శించి పరామర్శించారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మంచి భవిష్యత్తు ఉన్న అమ్మాయి ఆత్మహత్యకు పాల్పడడం దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఉన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలు ప్రభుత్వ పర్యవేక్షణ, నిబద్ధత లేకపోవడం వల్ల అవి లక్ష్యానికి దూరంగా ఉన్నాయన్నారు. కోట్లాది రూపాయలతో పాఠశాలలు పెట్టడం కాదని అందులోని సమస్యలు తీర్చితేనే ఫలితాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈటల వెంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, జిల్లా నాయకులు బింగి కరుణాకర్, బండి కళాధర్, సంపత్ రావు, మురాద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

**- నష్ట పోయిన ప్రతీ రైతును ప్రభుత్వం ఆదుకోవాలి - సర్కారు వైఫల్యం కారణంగానే రైతులకు తీవ్ర నష్టం**

**- తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**సూర్య మంథని**



భారీ వర్షాలు వరదలతో మంథని ప్రాంత రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే వారి సమస్యలను ఎమ్మెల్యే శ్రీధర్ పట్టించుకోకుండా గాలికి వదిలేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ధ్వజమెత్తారు. మంథని పట్టణం లో స్వర్గీయ గిట్ల జనార్ధన్ రెడ్డి స్మారక వ్యవ సాయ మార్కెట్ కమిటి లో దాదాపు 15 రోజుల క్రితం రైతులు ధాన్యాన్ని విక్రయానికి తీసుకు వచ్చినప్పటికీ కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభం చేయక పోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. స్థానిక ఏఎంసీ మార్కెట్ యార్డులో తడిచిన వరి ధాన్యాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా రైతులతో ప్రత్యేకంగా మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజల కష్టాలపై కనీస అవగాహన లేని వ్యక్తులకు ఓటు ద్వారా మనం అధికారం కట్టబెడితే ఇలాంటి నష్టాలనే చూడాల్సిన పరిస్థితులుంటాయనీ, మంథని నియోజకవర్గ ప్రజల ఓట్ల ద్వారా అధికారాన్ని చేజిక్కించుకున్న ఎమ్మెల్యే మంత్రిగా అధికారాన్ని అనుభవిస్తూ తను, తన కుటుంబ సభ్యుల లాభం కోసమే పని చేస్తున్నాడే తప్ప ఏనాడు ఈ ప్రాంత ప్రజల కష్టాలపై ఆలోచన చేసిన పాపాన పోలేదని, ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది కేవలం మంథని ఎమ్మెల్యేకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఇందుకు నిలువెత్తు నిదర్శనం మంథని ఏఎంసీ మార్కెట్ యార్డేనన్నారు. రైతులు ఇక్కడ వరి ధాన్యం పోసి 15 రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదన్నారు. కనీసం రైతులకు వరి ధాన్యం తడవకుండా ఉండేలా టార్పాలిన్లు కూడ అందించక పోవడం బాధకరమన్నారు. కొంత మంది రైతులకు చిరిగి పోయి, చిల్లులున్న టార్పాలిన్లు అందించారని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఏఎంసీ మార్కెట్ యార్డులో దాదాపు నెల రోజుల క్రితం పాడి డ్రైయర్ మిషన్ తీసుకు వచ్చి ఇంకా వినియోగం లోకి తేలేదు అంటే వీళ్లకు రైతులపై ఎంత చిత్తశుద్ధి ఉందో అనే విషయం స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు ఇప్పటికైనా పాలకవర్గం సభ్యులు, అధికారులు స్పందించి వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, తడిచిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో తాము తీవ్ర ఆందోళన కార్యక్రమాలను చేసేందుకు కూడ వెనుకాడబోమని స్పష్టం చేశారు.

## గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ లో సుమారు 70 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహాన్ని స్థానికులు శుక్రవారం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మహిళ వివరాలు ఎవరికైనా తెలిసినచో జగిత్యాల టౌన్ పోలీస్ వారికి సమాచారం అందించగలరని, మహిళ మృతదేహం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురు గదిలో ఉంచబడిందని పోలీసులు తెలిపారు. లేదా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జగిత్యాల టౌన్ సెల్: 8712656815 కు సంప్రదించాలని సూచించారు.



## శిథిలమైన పాత పంచాయతీ భవనాలు

**(మొదటి పేజీ తరువాయి)**

నిలిపివేశాడు. వల్భాపూర్ లో 6 లక్షల అభివృద్ధి పనులు కాగా 3 లక్షల నిధులను మంజూరు చేశారు. చాలా రోజుల వరకు ఆ కాంట్రాక్టర్ చేసిన అభివృద్ధి పనుల నిధుల కోసం ఎదురు చూడగా ప్రభుత్వం స్పందించకపోవడంతో కాంట్రాక్టర్ ఆ కాంట్రాక్ట్ ని రద్దు చేసుకున్నాడు.

**- ప్రజల డిమాండ్.... నిధుల మంజూరుకై వినతి...**

ఈ సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి?కాంట్రాక్టర్‌కు వెంటనే పూర్తి నిధులు మంజూరు చేసి, అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ప్రత్యేక చొరవ తీసుకొని, ఈ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో సహాయపడాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ?కనపర్తి గ్రామ పంచాయతీ సిబ్బంది భయం లేకుండా, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి త్వరగా కొత్త భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## కల్వల ప్రాజెక్ట్ పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ఆమె కల్వల ప్రాజెక్ట్ వద్ద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రాజెక్ట్ మత్తడి మూడు సంవత్సరాల క్రితం కొట్టుకుపోయి అప్పటి నుంచి పునరుద్ధరణ జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కంటే ముందే ఈ ప్రాజెక్టుకు 70 కోట్లు మంజూరైనప్పటికి ప్రభుత్వం మారిన తర్వాత పనులు ఆగిపోయాయని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ పునరుద్ధరణతో ఆరు వేలకు పైగా ఎకరాలు సాగుకు అనుకూలమవుతాయని, వందలాది రైతు కుటుంబాలకు జీవనాధారం లభిస్తుందని తెలిపారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇద్దరూ కలిసి కల్వల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇది రాజకీయ సమస్య కాదని, రైతుల జీవనాధారానికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. ముదిరాజ్ వర్గానికి చెందిన సుమారు 80 కుటుంబాలు ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడి చేపల వృత్తితో జీవనం సాగించేవారని, ప్రస్తుతం వారు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఇచ్చిన 70 కోట్ల జీవోను వెంటనే అమలు చేసి ప్రాజెక్ట్ రిపేర్ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, వ్యవసాయ, నీటిపారుదల శాఖాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేయాలని కోరారు. ఇటీవల తుఫాను కారణంగా శంకరపట్నం మండలంలో పంటల నష్టం తీవ్రంగా జరిగినట్లు పేర్కొంటూ, రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వం ముందుకు రావాలని ఆమె అన్నారు. వరంగల్, ఖమ్మం జిల్లాలకు ఎకరానికి రూ. 10,000 సాయం ప్రకటించిన ముఖ్యమంత్రిని ఉద్దేశించి, కరీంనగర్ జిల్లాలో రైతులు ఎదుర్కొన్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని ఎకరానికి రూ. 50,000 పరిహారం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. కేంద్రంలో ఎంపిగా ఉన్న బండి సంజయ్ కూడా పంట నష్ట పరిహారం కోసం కేంద్ర పథకాల ద్వారా సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కల్వల ప్రాజెక్ట్ పునరుద్ధరణను త్వరితగతిన చేపట్టి, రైతుల భవిష్యత్తును కాపాడాలని ఆమె ప్రభుత్వాన్ని ఆవశ్యకంగా కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీబీవీ లను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఓదెల మండలంలో పెండింగ్ లో ఉన్న 105 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి బేస్మెంట్ స్థాయికి తీసుకుని రావాలన్నారు. లబ్ధిదారులు పెట్టుబడి పెట్టేందుకు అవకాశం లేని నిరుపేదలు ఉంటే మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజి లక్ష రూపాయల రుణాలు అందించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి ఇసుక సమస్యలు, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ అధికారులకు తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 134 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తే, ఇప్పటి వరకు 110 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్లు కూడా త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా భూ భారతి పోర్టల్ లో వచ్చే ఆన్ లైన్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. మీ సేవ ద్వారా పౌర సేవల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో డిస్పోస్ చేయాలని కలెక్టర్ సూచించారూ.జిల్లా కలెక్టర్ వెంట ట్రేని డిప్యూటీ కలెక్టర్ వనజ,కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వరరావు, ఎంపిడిఓ రాంమోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 1 నవంబర్ 2025



## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

**- నివాళులర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే - రన్ ఫర్ యూనిటీలో ఉత్సాహంగా పాల్గొన్న పోలీసు సిబ్బంది,విద్యార్థులు**



**సూర్య రాజన్న సిరిసిల్ల.**
సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు రవి, నాగేశ్వరరావు,ఆర్.ఐ లు రమేష్, మధుకర్ , యాదగిరి,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, సాయి కిరణ్, శ్రీనివాస్, కార్యాల య సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**-రన్ ఫర్ యూనిటీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, పోలీసు సిబ్బంది**

సర్ధార్ వల్లభాయ్ పటే ల్ 150వ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు పోలీసు సిబ్బందితో కలిసి యూనిటీ రన్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొం దుతుందని ఎస్పీ పేర్కొన్నారు. యావ త్ భారతావని లోని ప్రజలం దరూ ఒకే కుటుంబ సభ్యు లుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకి తమై, మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నా రు.ఈకా ర్యక్ర మంలో అదన పు ఎస్పీ చంద్రయ్య, బెటాలి యన్ కమాండెంట్ సురేష్,సిరిసిల్ల డిఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి,అసిస్టెం ట్ కమాండెంట్ లు రాందాస్ , ఎస్. సురేష్ ఇన్స్పెక్టర్ లు కృష్ణ, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు,కిర ణ్ కుమార్, శ్రీకాంత్, శ్రావణ్ యాదవ్, సాయి, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, బెటాలియన్ సిబ్బం ది, విద్యార్థులు, యువత క్రీడాకారులు పాల్గొన్నారు.

## భారత సమైక్యతకు ప్రతీక సర్ధార్ వల్లభాయ్ పటేల్

**- జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్. కె. దేవరాజం**

**సూర్య.ఇల్లంతకుంట**



భారతదేశ సమైక్యతకు ప్రతీకగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ నిలిచారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. దేవరాజం అన్నారు.శుక్రవారం మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవరాజం మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత ఏకీకరణలో చూపిన నాయకత్వం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలుగా నిలిచిందన్నారు. దేశంలోని 565 సంస్థానాలను ఒకే భారత సమాఖ్యగా విలీనం చేయడం పటేల్ అసమాన కృషి అని విద్యార్థులకు వివరించారు. ఆయన చూపిన దేశభక్తి, దృఢనిశ్చయాన్ని ప్రతి భారతీయుడు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవితం ఆధారంగా రూపొందించిన డాక్యుమెంటరీని వీక్షించారు. ఆయన బాల్యం, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం, రాష్ట్రాల ఏకీకరణలో చూపిన నాయకత్వం వంటి అంశాలు అందులో చూపిస్తూ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపాకులు, విద్యార్థిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్

**- ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుక**

**సూర్య.ఇల్లంతకుంట**



మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య భారతంలోని 565 రాజ్యాలను త్రివర్ణ పాత కం కిందికి తీసుకురావడానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లే శం, మాజీ అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్, నాగస ముద్రాల సంతోష్ , జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ , మామిడి హరీష్ మండల నాయకులు పున్ని సంపత్, చిమ్మన గోట్టు శ్రీనివాస్, ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, లంకోజు చంద్రం, అమ్ముల అశోక్, సదువాల రవి క్రియా శీల సభ్యులు పినికాసి అనిల్, ముత్త అనిల్, కూనబోయిన పరశురాములు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలి, నష్టపరిహారం అందించాలి

**- జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు**

**- రైతులు అరిగోసపడుతున్న 'ఎమ్మెల్యే' చూడరా?**

**- దాచారం బాణప్ప చెరువుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి**

**సూర్య. ఇల్లంతకుంట**



మొథే తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి మండల వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో వరి, పత్తి పంటలు దెబ్బతిని రైతులకు తీరని నష్టం వాటిల్లిందని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేలాది క్వింటాళ్ల ధాన్యం తడిసి ముద్దైపోయిందని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ 15 రోజుల క్రితం ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారే తప్ప తూకం వేసి ధాన్యం మిల్లులకు తరలించలేదన్నారు. రైతులు ధాన్యం తడిసి, పంటలు దెబ్బతిని అరిగోస పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే కు రైతులను పరామర్శించే సమయం లేదా అని ప్రశ్నించారు.తడిసిన ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు దెబ్బతిన్న వరి, పత్తి పంటలకు ఎకరాకు రూ. 30వేల నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.దాచారంలో భారీ వరద ప్రవాహానికి తెగిన బాణప్ప చెరువు కట్టకు వెంటనే మరమ్మతులు చేపట్టడంతో పాటు చెరువు తెగి వరద ప్రవాహానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని కోరారు.

## సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయము

**- ఎస్ఐ రమాకాంత్**

**సూర్య బోయినపల్లి**



సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి తడగొండ వరకు నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో విద్యా ర్థులు, యువత పోలీస్ సిబ్బంది తో కలసి ఎస్ఐ రమాకాంత్ పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఎస్ఐ రమాకాంత్ మాట్లాడుతూ "రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుం దని పేర్కొన్నారు.యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై, మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం మండలకేంద్రంలో ఏర్పాటు చేయాలి

**- ప్రజాసంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలకేంద్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని విలేకరుల సమావేశం చేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. మండలకేంద్రంలో మోడల్ స్కూల్, కేజీబివిలో ఇంటర్మీడియట్ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు,పరీక్ష కేంద్రం అందుబాటులో లేకపోడంతో విద్యార్థులు ఎల్లారెడ్డిపేట్,గొల్లపల్లి వెళ్లి పరీక్ష రాయడం జరుగుతుందని దీనితో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు,మండలనికి చివరిగా ఉన్న గ్రామలు తండల్లో ఉన్న విద్యార్థులు పరీక్షకేంద్రనికి చేరుకోవడం పెద్ద సవాలుగా మారుతుందని అన్నారు,పరీక్షల సమయంలో బస్సులు లేకపోవడంతో ప్రయివేట్ వాహనాలల్లో వెళ్తూ ప్రమాదాలకు గురైతున్నారని అన్నారు,కావున ఇంటర్మీడియట్ పరీక్షలా షెడ్యూల్ బోర్డు ఈ రోజు విడుదల చేసిందని అన్నారు. కాబట్టి ఇప్పటి నుండే ఇంటర్మీడియట్ విద్యాధికారి స్పందించి పరీక్షకేంద్రం ఏర్పాటు చేయాలని లేదంటే విద్యార్థులను కలుపుకొని పరీక్షకేంద్రం ఏర్పాటు చేసేవరకు దశల వారిగా ఉద్యమం చేస్తామని అన్నారు.

## పోలీస్ ఆధ్వర్యంలో 2కే రన్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో ఎస్సై వేముల లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి 2కే రన్ నిర్వహించారు సర్దార్ వల్లభాయ్ పటేల్ 153 వ జయంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. యువత గ్రామస్తులు యువతీ యువకులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎస్సై వేముల లక్ష్మణ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సమగ్రతకు నిలువెత్తు రూపమని స్వాతంత్రం భారతదేశ నిర్మాణం కోసం ఆయన కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు యువతీ యువకులు గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటీ"తో జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపోందుతుంది

**- ఇల్లంతకుంట ఎస్సై. సిరిసిల్ల అశోక్**

**- సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా 2 కె రన్ నిర్వహణ**

**సూర్య. ఇల్లంతకుంట**




రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపోందుతుందని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు.సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని గురుకుల, కస్తూరి భా, కేరళ మోడల్ స్కూళ్ల విద్యార్థిని, విద్యార్థులు, యూత్ క్లబ్, వాకర్స్, పోలీసులు కలిసి మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణ నుండీ గురుకుల పాఠశాల వరకు 2 కె రన్ నిర్వహించారు.అనంతరంఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమన్నారు.పటేల్ ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. యావత్ భారత దేశ ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే ఐక్యమత్యం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సిరిసిల్ల అశోక్, రెండవ ఎస్సై లక్ పతి, ఏ ఎస్సై లు,హేడ్ కానిస్టేబుళ్ళు, పోలీస్ కానిస్టేబుళ్ళు,మాజీ సర్పంచ్ మామిడి సంజీవ్, యూత్ క్లబ్ అధ్యక్షులు మామిడి రాజు, వాకర్స్,విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

శనివారం 1 నవంబర్ 2025 4


# శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా నేరస్తులలో మార్పు

**- 103 కేసుల్లో 124 మందికి జైలు శిక్షలు.**

**-నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పిపిలను అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



కోర్టు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం, శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు కేసులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేసిన పీపీ లను జిల్లా ఎస్పీ అభినందించి, శాలువలతో సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాటాడుతూ నిందితులకు శిక్షపడుటలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలకపాత్రని , పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సమన్వయంతో నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని సూచించారు. ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు పడేలా కృషి చేసి శిక్షల శాతం పెరిగేలా పని చేయటం అభినందనీయమని అన్నారు. పోలీస్ అధికారులు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పోక్సో, హత్య కేసులను ప్రధానమైనవిగా భావించి ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో సాంకేతికత కీలకంగా మారిందని అన్ని కేసుల్లో సైంటిఫిక్ ఆధారాలు కచ్చితంగా జమ చేయాలన్నారు. గడిచిన పది నెలల్లో 103 కేసుల్లో నిందితులుగా ఉన్న 124 మందికి జైలు శిక్షలు కోర్ట్ ద్వారా విధిం చడం జరిగిందని తెలిపారు. ఇందులో 21 మంది నిందితులకు జీవిత జీవిత ఖైదు, 6గురు నిందితులకు 20 సంవత్సరాల జైలు శిక్ష, 6గురు నిందితులకు 10 సంవత్సరాల జైలు శిక్ష లు విధించడం జరిగింది. పై కేసుల్లో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పీపీలు జె .మల్లికార్జున్, కే మల్లేశం, చీటీ రామకృష్ణారావు, బి.రాజేష్, జీ.ప్రణయ్ లను ఎస్పీ సన్మానించారు. ఈ యొక్క సమావేశంలో ఎస్బి డిఎస్పీ వెంకటరమణ ,సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ , రఘు చందర్, రాములు, రంగారెడ్డి, పిపీలు పాల్గొన్నారు.

## రైతులు ఎవరు బాధపడవద్దు

# తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యా ప్రసాద్**

**: సూర్య మేడిపల్లి/ భీమారం**



ఆరుగాలము శ్రమ చేసి రైతులు పండించిన వరి పంట మొంథా తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు భీమారం మండల కేంద్రంలో శుక్రవారం రోజు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యా ప్రసాద్ పర్యటించి పంటలను పరిశీలించారు. మండలంలోని దేశాయిపేట గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో తుఫాను ప్రభావంతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. సత్యా ప్రసాద్ రైతులతో మాట్లాడుతూ మొలకలు వచ్చిన, రంగు మారినా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు జాగ్రత్తగా ఉండాలని, తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టాలని కోరారు. టార్పాలిన్ కవర్లు కప్పి ధాన్యాన్ని కాపాడుకోవాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జి వాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, ఎస్ డి ఓ జితేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ సాజిద్ అలీ, తహసిల్దార్ రవి కిరణ్, ఏ ఈ ఓ లు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ వాసికి డాక్టరేట్ ప్రదానం

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం వెంకటాపూర్ లో జన్మించి,ప్రస్తుతం హైదరాబాదులోని, సిఎస్ ఐ ఆర్, సిసిఎంబిలో సీనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న అనుమల్ల మహేష్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం మైక్రో బయాలజీ డిపార్ట్మెంటు నుండి డాక్టరేట్ ప్రకటించిందని సిఎస్ ఐఆర్, ఐఐ సిటి, సైంటిస్ట్ గా పనిచేస్తున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రకాశం పర్యవేక్షణలో, ఉస్మానియా నందు మైక్రోబ యాలజీ డిపార్ట్మెంట్ శాఖాధిపతి అయినటువంటి ప్రొఫెసర్ బి.బిమా మార్గదర్శకత్వంలో “ఐచిప్ సపోర్టెడ్ ఐసోలేషన్ మరియు ఐడెంటిఫికేషన్ ఆఫ్ నావెల్ తెరాపిటిక్ మైక్రోబ్స్ టు ట్రీట్ హైపర్ యురి సేమియా” అను అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించినందుకు పరిశోధక విద్యార్థి అయినటువంటి అనుమల్ల మహేష్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయనను, బంధుమిత్రులు, సహ ఉద్యోగులు, వెంకటాపూర్ వాస్తవ్యులు అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, గొల్లపల్లి**



ఆపదలో ఉన్న వారికీ ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటున్న ఆరుజిపి సంస్థ ను పలువురు అభినందించారు. జగిత్యాల జిల్లా రాఘవపట్నం గ్రామానికి చెందిన సిరవేణి రవి (బ్రమ్మం)రోడ్ ప్రమాదం లో చనిపోగా రాఘవపట్నం మరియు గంగాదేవిపల్లె గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల వాస్తవ్యులు చందాల రూపకంగా 60388 రూపాయలు జమ చేసి వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది. గాజే శంకరయ్య అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబానికి 50500 రూపాయలు జమ చేసి కుటుంబ సభ్యులకి అందజేయడం జరిగింది. రెండు కుటుంబాలకు కలిసి 110888 రూపాయలు RGP సేవా సమితి ద్వారా సహాయం చేయడం జరిగింది. ఇలాగే ఇటువంటి కార్యక్రమాలను ఆపదలో వున్నవారికి రాఘవపట్నం మరియు గంగాదేవిపల్లె ప్రజలు చేయూతను ఇవ్వాలని గ్రామప్రజలు కోరారు. ఈ కార్యక్రమములో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కులమత భేదాలు లేకుండా ఐక్యతతో జీవించాలి

**సూర్య, రాయికల్**



ప్రజలందరూ కుల మతాలకతీతంగా ఐక్యంగా ఉండాలని ఏఎస్ఐ దేవేందర్ నాయక్ అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవం,పోలీస్ అమరవీరుల వారోత్సవాలు పురస్కరించుకొని రాయికల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని శివాజీ విగ్రహం నుండి గాంధీ విగ్రహం,అంగడి బజార్ మీదుగా పోలీసులు,వాకర్స్,యువకులు టూకే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఐక్యత దినోత్సవం ఉద్దేశం ప్రజలందరూ కులమత భేదాలు లేకుండా ఐక్యతతో, సోదరభావంతో జీవించాలని కోరడమేనని పేర్కొన్నారు. యువత చెడు మార్గాల వైపు ఆకర్షితులు కాకుండా సమాజానికి ఉపయోగపడే మంచి మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన సూచించారు. అమరవీరుల వారోత్సవాలు శనివారంతో ముగియనున్న నేపథ్యంలో సేవ కార్యక్రమంలో చేపట్టాలన్నారు. టూకె రన్ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రామన్న, క్రాంతి,తిరుపతి,భుజంగా రావు,లింగారెడ్డి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పొన్నం రమేష్, బొంగోని భూమా గౌడ్,ముక్కెర శేఖర్,శ్రీనివాస్,రవి, వేణు,గంగాధర్,భూషణం,మనోహర్,తోపారపు రవీందర్,బత్తిని భూమయ్య,భోగ రాజేశం,మచ్చ శేఖర్,రత్నాకర్,దేవ రాజం,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి

**- లయన్ డిస్టిక్ జి ఎల్ టి కోఆర్డినేటర్ రమేష్**

**సూర్య, రాయికల్**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని లయన్ డిస్టిక్ జి ఎల్ టి కోఆర్డినేటర్ ఎనుగుర్తి రమేష్ అన్నారు. శుక్రవారం రాయి కల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 20 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న నవంబర్ మాసంలో దయాబెటిక్ పై ప్రజలకు అవగాహన కల్పించి దయాబెటిక్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,ప్రధాన కార్యదర్శి బొడ్డం అంజిరెడ్డి,డిసి బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్, కొమ్ముల ఆది రెడ్డి,కటకం కళ్యాణ్,ఎలిగేటి అనిల్, పారిపెల్లి శ్రీనివాస్,ఎర్ర సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**సూర్య మల్యాల**




మల్యాల మండల కేంద్రం మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ బి ఎన్ లత సందర్శించారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లత రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అకాల వర్షాలు ఉన్నందున ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తమ తమ వరి ధాన్యం కుప్పలను జాగ్రత్తగా తార్పాలిన్ కవర్లను కప్పుకొని రక్షించుకోవాల్సిందిగా తగు సూచనలు చేశారు వీరీ వెంట మల్యాల తహసిల్దార్ కే వసంత ఆర్ఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## నాణ్యత ప్రమాణాలతో భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) నిధుల ద్వారా మంజూరైన నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవన పనులను, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) నిధుల ద్వారా మంజూరై నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ, గ్రామ పంచాయతీ,15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలతో పాటు త్వరగా నిర్మాణ పనులు పూర్తిచేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈపిఆర్ లక్ష్మణ్ రావు,జిల్లా హౌసింగ్ పిడి ప్రసాద్, అదనపు డిఆర్డీవో మదన్ మోహన్,ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

శనివారం 1 నవంబర్ 2025 5


# మేడిపల్లిలో ఎకరా భూమికి రూ.50 లక్షలు చెల్లించాల్సిందే

## -లేదా భూసేకరణ ఉపసంహరించుకోండి -రైతుల డిమాండ్ కు తలగ్గొకపోతే ఆందోళనలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి రామగిరి ఖిల్లా ప్రాంతంలోని మేడిపల్లిలో ఎకరా భూమికి రూ.50 లక్షలు చెల్లించవలసిందనని రైతులు తేల్చి చెప్పారు. ఈ మేరకు శుక్రవారం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో రైతులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కొరకు రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ మేడిపల్లి శివారులోని సుమారు 210 ఎకరాల భూములను సేకరించడానికి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విధితమే. ఇందులో భాగంగా గురువారం నాడు పెద్దపల్లి జిల్లా కలెక్టర్, మంథని ఆర్డీఓ విడుదల చేసిన ప్రకటనలో ఎకరానికి రూ.25 లక్షలు చెల్లిస్తున్నామని ప్రకటించారు. రైతులు వచ్చి సంతకం పెట్టి చెక్కులు తీసుకపోగలరని కోరారు. దీనిపై ఆగ్రహించిన మేడిపల్లి రైతులు సమావేశమై రైతుల అభిప్రాయం, వారి యొక్క నిర్ణయం ఏంటో తెలుసుకోకుండా వారికి వారే ఒక రేటు నిర్ణయించి ఇలా పత్రిక ప్రకటన ఇవ్వడం ఏంటని వారు ప్రభుత్వం పై మండిపడ్డారు. రైతులతో సమావేశమై వారిని మెప్పించి ఒప్పించే ప్రయత్నం చేయాలన్నారు. కానీ ఇలా ఏకపక్ష ధోరణిలో ఆలోచించి రైతులను మోసం చేస్తే



సహించమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా రైతులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి వారి యొక్క ఆవేదనలు పరిగణలకు తీసుకొని, వారికి సరియైన నష్టపరిహారం, వారి యొక్క డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. లేని యెడల ప్రభుత్వం పై ఎంతటి పోరాటమైన చేస్తామని వారు చెప్పుకొచ్చారు. ప్రభుత్వం భూసేకరణ చేసే ప్రక్రియలో రైతుల యొక్క భవిష్యత్ తరాల గురించి కూడా ఆలోచన చేయాలని,ఇవి మాకు వంశపారంపర్యంగా వస్తున్న భూములని, ఇవే మా బ్రతుకులకి జీవన ఆధారమని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పుడు ఈ భూములు కోల్పోవడం వల్ల మేము రోడ్డుమీద పడతామని, ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మాకు ఎకరానికి రూ.50 లక్షలు ఇవ్వాలని, మేము కోరుకునే కొన్ని డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఎకరాకు రూ.50 లక్షలు ఇస్తే భూమి ఇస్తాం:-**

**-సొగర్ల తిరుపతి, రైతు**



ఎకరాకు రూ.50 లక్షలు ఇస్తే భూమి ఇస్తాం. ఈ ప్రాంతంలో భూములకు విలువ ఉంది. రూ.25 లక్షలకు ఎకరం భూమి ఇవ్వం.

**రైతులను మోసం చేస్తే సహించం:-**

**-కొండు లక్ష్మణ్, భూయజమాని**



రామగిరి ఖిల్లా ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ కు మేడిపల్లి శివారు భూములు తీసుకుంటున్నారు. ప్రభుత్వం రైతులను మోసం చేయాలని చూస్తే సహించం. కచ్చితంగా ఎకరానికి రూ.50 లక్షలు ఇవ్వాలి. లేని పక్షంలో న్యాయపోరాటం చేస్తాం.

**భూములు గుంజుకుంటూరు....**

**నష్టపరిహారం ఇవ్వరా**

**-కొప్పూరి సురేష్, రైతు, మాజీ వార్డు సభ్యులు**



భూములు ఎలాగైనా గుంజు కుంటున్నారు. పట్టాదారులైన రైతులము నష్టపోతున్నాము. ఈ ప్రాంతంలో మీరు ఇచ్చే ధరకు గుంట భూమి కూడా రాదు. కచ్చితంగా రూ.50 లక్షలు ఎకరానికి ఇవ్వవలసింది.

## ఓదెల మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**సూర్య ఓదెల**



కలెక్టర్ శ్రీ హర, శుక్రవారం రోజు ఓదెల లోని ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల తో పాటు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీబీవీ లను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ ఓదెల మండలంలో పెండింగ్ ఉన్న 105 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి బేస్మెంట్ స్థాయికి తీసుకుని రావాలని అన్నారు. లబ్ధిదారులు పెట్టుబడి పెట్టేందుకు అవకాశం లేని నిరుపేదలు ఉంటే మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ లక్ష రూపాయల రుణాలు అందించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని కలెక్టర్ సూచిం చారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి ఇసుక సమస్యలు, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. భూ భారతి పోర్టల్ లో వచ్చే ఆన్ లైన్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. మీ సేవ ద్వారా పౌర సేవల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో డిస్పోస్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఓదెల పి.హెచ్.సి లో ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్ లను పరిశీలించిన కలెక్టర్ రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ లో జరుగుతున్న మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పర్యటనలో కలెక్టర్ వెంట ట్రైని డిప్యూటీ కలెక్టర్ వనజ, ఓదెల తహసిల్దార్ ధీరజ్ కుమార్, ఎంపిడిఓ తిరుపతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్సుల తనిఖీ

**సూర్య సుల్తానాబాద్**



సుల్తానాబాద్ 108 అంబులెన్సును పెద్దపెల్లి జిల్లా ప్రోగ్రామ్మింగ్ మేనేజర్ జనార్దన్ శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా మెడికల్ ఎక్విప్మెంట్, పనితీరు. స్టెతస్కోప్ ,బి.పి ఆపరేటర్. పల్స్ మీటర్, మల్టీ ఛానల్ మానిటర్ ,ఆక్సిజన్ పనితీరు గురించి 108 సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సమయంలో కాల్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించాలని, వాహనంలో పేషంట్లను తరలించేటప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, .నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందించాలని అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఇరుగురాల రవివర్మ, పైలెట్ కారంగుల సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## నిజాం నిరంకుశ పాలన అంతం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్

**సూర్య జూలపల్లి**



రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యత దినోత్సవం), సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జూలపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ – 2కే రన్" ను ఎస్సై సనత్ కుమార్ ప్రారంభించారు.పోలీస్ స్టేషన్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు 'రన్ ఫర్ యూనిటీ' 2కే రన్ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో విజేతలకు మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న రాష్ట్రీయ ఏక్తా దివస్ గా పిలుస్తాం అన్నారు.దేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడేందుకు రన్ ఫర్ యూనిటీ దోహదపడుతుందన్నారు. విద్యార్థులు మన దేశ గొప్పతనాన్ని తెలుసుకొని తమ భావి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకొని, దేశ సమగ్రతను కాపాడేందుకు సామాజిక స్పృహను అలవర్చుకోవాలని జాతీయ ఐక్యత దినోత్సవ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ ప్రగతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా భూములు ఇచ్చే రైతుల సంతకాల సేకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో రెవెన్యూ అధికారులు శుక్రవారం స్వచ్ఛందంగా భూములు ఇచ్చే రైతుల సంతకాల సేకరణ చేపట్టారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహ ర్ష, మంథని ఆర్డీఓ కాసబోయిన సురేష్, రామగిరి తహసీల్దార్ పర్శంది సుమన్ ఆదేశాలతో ఆర్ఐ కె.మహేష్, జూనియర్ అసిస్టెంట్ఎస్.యశ్వంత్, జీపీఏ వెంకటేశ్వర్లు సంతకాల సేకరణ లో పాల్గొన్నారు. రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మేడిపల్లి(రామగిరి ఖిల్లా శివారు) లో 210.27 ఎకరాల ప్రభుత్వ, పట్టా, అసైన్డ్ భూములను ఇండస్ట్రియల్ పార్క్ కు సేకరించడానికి గెజిట్ నోటిఫికేషన్ గ్రామసభ పూర్తి కాగా, రైతు లబ్ధిదారుల వివరాలను గ్రామ పంచాయతీ బోర్డుకు అంటించిన విషయం విదితమే. దీనికి తోడు పట్టా భూమి కలిగిన రైతుకు ఒక ఎకరాకు రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వనున్నామని రెవెన్యూ అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలో గ్రామంలోని రైతులు స్వచ్ఛందం గా వచ్చి భూములు ఇస్తున్నట్లు డిక్లరేషన్ ఇవ్వాలని రెవెన్యూ అధికారులు గ్రామ పంచాయితీలో కూర్చున్నారు. ముగ్గురు రైతులు తమ భూములు ఇస్తున్నట్లు సంతకాలు చేసినట్లు రామగిరి తహసీల్దార్ పర్శంది సుమన్ తెలిపారు.

## ధర్మారం లయన్స్ క్లబ్ అధ్వర్యంలో వై ద్య పరీక్షలు

**సూర్య ధర్మారం**



ధర్మారం లయన్స్ క్లబ్ అధ్వర్యంలో అక్టోబర్ జాతీయ ఐక్యతా దినోత్సవం (సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి) సందర్భంగా శుక్రవారం ఉచిత దయాబెటిక్ పరీక్షలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం ప్రవీణ్ కుమార్ , అధ్యక్షులు లయన్ ఇప్ప మల్లేష్, అధ్వర్యం లో వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ప్రజల ఆరోగ్యం కొరకు లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని వరన్నారు ఈ కార్య క్రమంలో దాదాపు 60 మందికి ఉచితంగా దయాబెటిక్ పరీక్షలు నిర్వహించారు 10మందికి దయాబెటిక్ వ్యా ది ఉన్నట్లు తెలిందని వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెలుకువలు తెలియ చేసినట్లు వరన్నారు ఈకార్యక్రమంలో లో రీజియన్ సెక్రెటరీ లయన్ తలమక్కి రవీందర్ శెట్టి, వైస్ ప్రెసిడెంట్ 1 లయన్ నాడెం శ్రీనివాస్, లయన్ కదారి కుమార్, పోలీస్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు,

## కరపత్రం ఆవిష్కరణ...

**సూర్య- పెద్దపెల్లి రూరల్**



పెద్దపల్లి అమరవీరుల స్తూపం వద్ద ఉమ్మడి కరీంనగర్ జిల్లా పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో పౌర హక్కుల సంఘం మూడవ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. నవంబర్ 8 9 న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సభలు నిర్వహిస్తున్నట్లుపౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ కమిటీ అధ్యక్షుడు బొంకురి లక్ష్మణ్,పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ కమిటీ ప్రధాన కార్యదర్శిబొడ్డుపల్లి రవి,పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ కమిటీ ఉపాధ్యక్షుడునారా వినోద్,పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ కమిటీ సహాయ కార్యదర్శిరెడ్డి రాజుల సంపత్ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్టపరిహారము అందించాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మొంథా తుఫాన్ ప్రభావంతో పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని సుల్తానాబాద్, ఓదెల,కాల్వశ్రీరాంపూర్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో నేలకొరిగి పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి, రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగోని నిర్మల, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్, ఓదెల మండల మాజీ ఎంపీపీ కూనారపు రేణుక లు డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి నేలకొరిగిన వరి పంటలను పరిశీలించి రైతులను పరామర్శించారు. పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షంతో నష్టపోయిన పంటలను రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి వచ్చే పంట దిగుబడి మొత్తానికి కనీస మద్దతు ధర రైతుకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన పంట నష్టం జరిగినప్పుడు రైతులకు భీమా అందడం లేదని, ఇప్పటికైనా రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్ల నరేష్, కూసరాజు, చీర్లంచ తిరుపతి,రాధాకృష్ణ రెడ్డి, సుందరయ్య, లక్ష్మణ్ రెడ్డి మందరారెడ్డి ,ఎర్ర రాజిరెడ్డి పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ఐక్యతా మార్చ్...

## - నిజాం నిరంకుశ అరాచక పాలన నుంచి తెలంగాణ కు విముక్తి కల్పించిన గొప్ప నేత పటేల్.

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**సూర్య కరీంనగర్**




ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కరీం నగర్ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా తెలంగాణ చౌక్ నుండి చేపట్టిన ఐక్యత మార్చ్ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఉద్యమం ఐక్యత మార్చ్ అని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర యాత్మక నాయకత్వం , దౌత్య నీతి , జాతీయ ఐక్యత పట్ల అచంచలమైన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తేనే ఉంటాయని , ఆయన వారసత్వానికి నివాళిగా, ఏకత్వం స్ఫూర్తిని పెంచడం ఈ వేడుక ముఖ్యఉద్దేశమన్నారు.స్వాతంత్ర్యం తర్వాత దాదాపు 560కి పైగా చిన్న రాజ్యాలను భారత దేశంలో విలీనం చేసి, దేశాన్ని ఏకం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా నిజాం నిరంకుశ పాలనలో బందీ అయిన తెలంగాణకు విముక్తి కల్పించిన గొప్ప నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. భారతదేశపు 'ఉక్కు మనిషి' అని . దేశ తొలి ఉప ప్రధానమంత్రిగా, హెూంమంత్రిగా ఆయన చూపిన దార్శనికత, ధైర్యసాహసాలు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారూ. కేంద్ర ప్రభుత్వం 2014 నుండి ప్రతి సంవత్సరం ఆయన జయంతి సందర్భంగా ఈ రోజును "జాతీయ ఐక్యతా దినోత్సవం" గా అధికారికంగా జరుపుతోందన్నారు.. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం మన దేశం ఎంత భిన్నంగా ఉన్నా.. భిన్నత్వంలో ఏకత్వం అనే స్ఫూర్తిని పెంపొందించడమేనన్నారు.పటేల్ కలలుగన్న ఐక్యతను కొనసాగించడానికి.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 31, 2015న "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. రాష్ట్రాల మధ్య సాంస్కృతిక బంధాలను పెంచడానికి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనీ, . ఈ సంవత్సరం వేడుకల థీమ్ కూడా భిన్నత్వంలో ఏకత్వంగా నిర్ణయించారనని తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రత్యేక వేడుకలు సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలు రెండేళ్ల పాటు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సర్దార్ పటేల్ సమైక్య భారత దేశం దర్శనీకతను ప్రధానమంత్రి నరేంద్ర మోది కొనసాగి స్తున్నారని , వికసిత్ భారత్ , ఆత్మనిర్భర్ భారత్ దిశలో విజయ వంతంగ ప్రయాణి స్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ మేయర్లు సునీల్ రావు, డి. శంకర్, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారా యణ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , కొట్టే మురళీకృష్ణ , బేతి మహేందర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి , యూనిటీ మార్చ్ ప్రోగ్రాం కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ , మైనార్టీ మూర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, బల్వీర్ సింగ్ , మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , నాయకులు పుప్పాల రఘు, ఆకుల రాజేందర్, నాంపల్లి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి, రాజు , తాజా మాజీ కార్పొరేటర్లు పెద్దపెల్లి జితేందర్, వంగల పవన్ , కరీంనగర్ జోన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు , వివిధ మోర్చా నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల వారోత్సవాలు ముగింపు

## - కరీంనగర్‌లో ఘనంగా కాండిల్ ర్యాలీ - పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించిన సీపీ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పోలీసు అమరవీరుల వారోత్సవాలు నేటితో ముగిసాయి. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులను స్మరించుకుంటూ శుక్రవారంనాడు కరీంనగర్‌లో కాండిల్ ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలంగాణ చౌక్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ, పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు గల అమరవీరుల స్థూపం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్., తో పాటు కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కూడా పాల్గొన్నారు.అమరవీరుల స్థూపం వద్ద సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, అసువులుబాసిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం వారు చేసిన సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో మొత్తం 191 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలర్పించారని తెలిపారు. వీరిలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 05 (ఐదు) మంది పోలీసులు అమరులైనట్లు సీపీ వెల్లడించారు.పోలీసు అధికారులు, సిబ్బంది యొక్క త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, వారి కుటుంబాలకు అండగా ఉంటామని కమీషనర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కాండిల్ ర్యాలీతో పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగిసినట్లు సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, కమీషనరేట్ లోని పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను విజయవంతం చేద్దాం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిపిఐ ఎంఎల్ పార్టీ అగ్రనేత గోదావరి లోయ ప్రతిఘటన పోరాట నిర్మాత,అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ముదిరించిన కరపత్రాలను సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు.కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి కర్నూలు జిల్లా వెలుగోడు మండలంలో పుట్టి మద్రాసులో ఉన్నత విద్యను అభ్యసించి 1952 భూస్వామ్య పెత్తందారి వర్గాల దౌర్జన్యాలను ఎదిరించి నందికొట్కూర్ ఎమ్మెల్యేగా ఎన్నికైనారు.1948-50 ల మధ్య 1968-84 మధ్య ప్రభుత్వ నిర్బంధాల కారణంగా రహస్య జీవితం గడిపి ప్రజల మధ్య కార్యక్రమాలు కొనసాగించాడు.1946 లోను 50 లోను 62 లోను ప్రభుత్వ రాజకీయ నిర్బంధాల కారణంగా సుదీర్ఘకాలం జైలు జీవితం గడిపారు.1953 నుండి కమ్యూనిస్టు పార్టీలో తప్పుడు వైఖరికి వ్యతిరేకంగా పోరాడినాడు. కమ్యూనిస్టు పార్టీ పునర్మించే ప్రయత్నాలలో ముందు నిలిచాడు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాన్ని నిర్మించి గోదావరి లోయ ప్రాంతంలో అనేక మంది ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించ డనీ ఆ మహనీయుని వర్ధంతి వేడుకలను నవంబర్ 9న సిరిసిల్లలో నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటించారు. విప్లవ మేధావికి నివాళులు అర్పించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు ప్రజాస్వామిక వాదులు, విప్లవ కమ్యూనిస్టు పార్టీల శ్రేణులు అన్ని వర్గాల కార్మికులు కర్షకులు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ టి న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం,రాష్ట్ర కమిటీ సభ్యులు వొల్లల కిషోర్, రాష్ట్ర కోశాధికారి బామండ్ల రవీందర్,ఎర్రజెండా పిడి కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మచ్చ అనసూర్య,పి ఓ డబ్ల్యు మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పెద్దొల్ల సంగీత, గుజ్జే దేవదాస్,తడక రాములు,బొద్దుల శ్రీహరి, అకేని సత్తయ్య,బొల్లవత్తిని ఎల్లయ్య,వేముల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# అజహరుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడం పట్ల సిటీ కాంగ్రెస్ మైనారిటీ నాయకుల సంబరాలు

**సూర్య కరీంనగర్**



అజహరుద్దీన్ మంత్రి కావడం వల్ల మైనారిటీలకు క్యాబినెట్ లో తగిన ప్రాధాన్యత లభించిందని సిటీ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఇందిరా చౌక్ వద్ద సంబరాలు జరుపుకున్నారు. అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చాంద్, భారీ, బషీర్, ఖాజా, ఖలీల్, షబానా,హనీఫ్, గౌస్,ఆహేమద్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ టూ టౌన్ పోలీసు స్టేషన్‌ను సందర్శించిన సీపీ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగర పోలీసు కమీషనర్ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్ శుక్రవారం స్థానిక టూ టౌన్ పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఇటీవల, టూ టౌన్ పోలీసు స్టేషన్ భవనంపై అంతస్తులో ఉన్న సీసీఎస్ పోలీసు స్టేషన్ ను నూతన భవనంలోకి తరలించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, సీపీ గౌష్ ఆలం ఖాళీగా ఉన్న ఆ భవనాన్ని పరిశీలించారు. టూ టౌన్ పోలీసు స్టేషన్ అవసరాలకు తగినట్లుగా, ఖాళీ ఏర్పడిన ఆ స్థలాన్ని నూతనంగా, ఆధునికంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులకు కమీషనర్ సూచించారు. ఈ మార్పుల ద్వారా స్టేషన్ లో పనిచేసే సిబ్బందికి మెరుగైన పని వాతావరణం కల్పించడంతో పాటు, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడానికి వీలవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్శన సమయంలో, సీపీ గౌష్ ఆలం వెంట టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి ఉన్నారు.

# పీజీ ఫలితాల్లో కరీంనగర్ వాగ్దేవి 100% ఉత్తీర్ణత

**సూర్య కరీంనగర్ టౌన్**



గురువారం ప్రకటించిన శాతవాహన యూనివర్శిటీ పీజీ రెండవ, నాల్గవ సెమిస్టర్ ఫలితాల్లో కరీంనగర్ పట్టణంలోని స్థానిక " వాగ్దేవి డిగ్రీ, పీజీ " కళాశాల విద్యార్థులు అత్యుత్తమంగా 100% ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ మాట్లాడుతూ పీజీ లో ఏ కళాశాలకు సాధ్యం కాని ఫలితాలు సాధించారని, ఇది కళాశాలకు ఎంతో గర్వకారణం అని తెలిపారు. కళాశాలలో అత్యంత అనుభజ్ఞులైన అధ్యాపకులు, అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించడం ద్వారానే ఇది సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ ఏ మునిందర్ గౌడ్ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఆ తర్వాత మాట్లాడుతూ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉండడం వల్ల , అత్యున్నతస్థాయి విద్య అందిస్తున్నామని తెలిపారు., ఈ కార్యక్రమంలో పీజీ ఇంచార్జి పి రమేష్,అధ్యాపకులు అభినందించారు.

# చొప్పదండిలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

**సూర్య చొప్పదండి**



ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐక్యతా దినోత్సవంను ఎస్సై నరేష్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా స్కూల్ విద్యార్థులతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ భారత ప్రథమ హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధునిక భారతదేశన్ని నిర్మించిన మహా నాయకులలో ఒకరని కొనియాడారు.సమైక్య భారత నిర్మాతగా ప్రధాన శిల్పిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు.అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని విద్యార్థులతో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు ఎవరికీ చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని తెలిపారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శరత్ చంద్ర ప్రకాష్,వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీధర్. కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపాల్ వై. భార్గవి,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో సభ్యులు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోండి

## - ప్రభుత్వం నూతన పాలకవర్గం ద్వారా బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తుంది

### - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



సహకార రంగంలో కరీంనగర్ జిల్లాకు ఒక చరిత్ర ఉందని సహకార అర్బన్ బ్యాంక్ ను కూడా ఆ దిశగా నడిపించడానికి ఒక మంచి పాలక వర్గాన్ని ఎన్నుకోవాలని దానికి ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 92 కోట్ల పైచిలుకు డిపాజిట్లతో దాదాపు 50 కోట్ల లోన్లతో నడుస్తున్న అర్బన్ బ్యాంకుకు గత ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికలు జరిపి బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని అడ్డంకులన్నీ తొలగించి ఎన్నికలకు పోవడం జరిగిందని అన్నారు. ఎన్నికల్లో ఎక్కువ మంది అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీ చేస్తున్నందున ప్యానల్ ప్రకటించలేదని సభ్యులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని మంచి పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని కోరారు.రాబోయే రోజుల్లో ఇంకా డిపాజిట్లు పెరిగేవిధంగా ఖాతా దారులలోవిశ్వాసం నింపే విధంగా పనిచేసే పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీలో ఉన్నారని గెలిచిన పాలకవర్గానికి ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. అర్బన్ బ్యాంక్ ఎంతోమంది ఖాతాదారులకు సేవలు అందించడమే కాకుండా లోన్ల ద్వారా మధ్య తరగతి కుటుం బాలను ఆదుకునేందుకు ఉపయోగ పడుతుందని ఇప్పుడున్న 9 వేల మంది సభ్యులు పది కిలోమీటర్ల పరిధిలో గుర్తింపు కార్డు సమ ర్పించిన వారేనని వారందరూ ఎక్కువ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ విలేఖరుల సమావేశం లో చర్ల పద్మ,దండి రవీందర్,బొబ్బిలి విక్టర్, ఎండి చంద్,షబానా మహమ్మద్, జ్యోతిరెడ్డి, హసీనా,అస్థాపురం రమేష్,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# అద్వితా ఇంటర్నేషనల్ స్కూల్‌లో హాలోవీన్ వేడుకలు

**సూర్య కరీంనగర్**



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో హాలోవీన్ వేడుకలు ఉత్సాహభరితంగా, ఆనందపూర్వకంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల అంతటా హాలోవీన్ థీమ్‌తో అలంకరించబడిన అందమైన డెకర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రు లను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా ప్రీ-ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు పాల్గొన్న థీమ్-బేస్డ్ కాస్ట్యూ మ్ ర్యాంప్ వాక్ నిలిచింది. పిల్లలు తమ సృజనాత్మకతను, ధైర్యాన్ని, ఉత్సాహాన్ని అద్భుతమైన వేషధారణల ద్వారా ప్రదర్శించారు. విద్యార్థులు హాలోవీన్ యొక్క ప్రాముఖ్యత, చరిత్రపై ప్రసంగాలు చేయగా, డాన్స్ ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత చైతన్యం నింపాయి. విద్యార్థులు వివిధ దేశాల సంస్కృతులను అవగాహన చేసుకోవడం (గ్లోబలైజేషన్), వాటిని గౌరవించడం, ప్రపంచ పౌరులుగా ఎదగడం ఎంత ముఖ్యమో స్కూల్ ప్రాముఖ్యతగా తెలిపింది.స్కూల్ చైర్మన్ కోమరయ్య సొగాని, డైరెక్టర్ అనుదీప్ సొగాని, ప్రిన్సిపల్ మాధురి శ్వేత, వైస్ ప్రిన్సిపల్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందిస్తూ తమ ప్రేరణాత్మక మాటలను పంచుకున్నా రు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్ట్, డాన్స్ విభాగాలు, పి.ఇ.టీ.లు, అడ్మిన్ టీమ్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుక అద్విత కుటుంబంలోని సృజనాత్మకత, ఐక్యత, ఆనందం,గ్లోబల్ లెర్నింగ్ స్పిరిట్‌ను ప్రతిబింబించింది.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**సూర్య తిమ్మాపూర్**



అకాల వర్షాలు, మొంతా తుఫాను ప్రభావంతో జిల్లాలో పత్తి, వరి, మిర్చి తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తిమ్మాపూర్ మండలంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి తెలిపారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరానికి ?50,000 పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వర్ణ వెంకటరెడ్డి, మాతంగి శంకర్, చిలుకూరి బాలయ్య, మాధన శ్రీహరి, పైడిపల్లి ఐలయ్య, బొర్ర అజిత్, వేల్పుల రాజయ్య, చిలుకూరి బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 69వ యస్.జి.యఫ్.రాష్ట్ర స్థాయి, జూడో చాంపియన్ షిప్ పోటీలకు పారమిత విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు యస్.జి.యఫ్. రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ తెలిపారు.ఇటీవల కరీంనగర్ పట్టణంలోని క్రీడా పాఠశాల ఇండోర్ స్టేడియంలో కరీంనగర్ జిల్లా యస్.జి.యఫ్.వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి, జిల్లాల 69వ యస్. జి.యఫ్. అండర్ 17 బాలబాలికల ఎంపిక పోటీలలో, పారమిత హెరిటేజ్, పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎ. అభినవ్ సాయి, 73 కిలోల విభాగంలో, టి. రణవీర్ రాజు, 90 కిలోలపై విభాగంలో అత్యంత ప్రతిభను కనబర్చి మొదటి స్థానాలను సాధించి రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైనారు.రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య వారి ఆధ్వర్యంలో హన్మకొండ పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ. స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో నవంబర్ 1 నుంచి 3వ తేది వరకు నిర్వహించనున్న 69వ యస్. జి. యఫ్. రాష్ట్ర స్థాయి జూడో చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం .ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ, సమన్వయకర్త రబీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయుడు గోలి సుధాకర్ లు అభినందించారు.

# సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎంఎల్సీ నెల్లికంటి సత్యంకు సన్మానం


**సూర్య కరీంనగర్**



చండీగఢ్‌లో జరిగిన సిపిఐ జాతీయ మహాసభల్లో జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, ఎంఎల్సీ నెల్లికంటి సత్యంను కరీంనగర్ జిల్లా సిపిఐ నాయకులు ఘనంగా సన్మానించారు.కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ, పల్లా వెంకటరెడ్డి గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగడం తెలంగాణ సిపిఐకి గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో పొనగంటి కేదారి, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, పిట్టల సమ్మయ్య, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, పైడిపల్లి రాజు, బామండ్ల పెల్లి యుగేందర్, కంది రవీందర్ రెడ్డి, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజరైన ప్రణవ్..

**సూర్య జమ్మికుంట**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో పేదింటి వారి సొంతింటి కల నెరవేరుతుందని,ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణ పరిధిలోని 11వ వార్డు మోత్కులగూడెంలో ఎర్ల సునీత-సంపత్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వని తె(భారాస) పార్టీ ఇళ్ల విషయంలో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, వారు చేయలేని పనిని తాము అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లలోనే నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని,దాంట్లో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలోని మిగతావి కూడా బేస్మెంట్,స్లాబ్ లెవల్ వరకు పూర్తి అయ్యాయని వాటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఉచిత బస్ సౌకర్యం,సన్న బియ్యం,రేషన్ కార్డులు ప్రజలకు అందజేశామనీ ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు.రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు,జమ్మికుంట మాజీ తాజా కౌన్సిలర్లు,పట్టణ,మండల మహిళా అధ్యక్షురాల్లు, సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ,ఎస్సీ, మైనారిటీ,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దేశాన్ని ఐక్యం చేసిన మహర్షి సర్దార్ వల్లభాయ్ పటేల్

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వారు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు.ఈ కార్యక్రమంలో ఏ సి ఓ బి. సంపత్ కుమార్, ఏవో బండి శ్రవణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్, శ్రీనివాస్, మహేష్ అధ్యాపకులు ఎండి సలీం కే సతీష్ కుమార్ ఏ కళ్యాణ్ కుమార్, ఏ.మహేందర్ కే.జ్యోతి, కె.కిరణ్ జ్యోతి , రజిత విద్యార్థులు పాల్గొన్నారు

# నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

### - నివాళులర్పించిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందిరా చౌక్ వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,.కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించా రు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గరీబీ హటావో నినాదంతో దేశంలో ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండాలని ఆనాడే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ పథకం కొనసాగుతుందని అన్నారు. దేశ సమైక్యత కోసం పాటు పడిన ఇందిరాగాంధీ కొన్ని దుష్ట శక్తులకు బలి కావలసి వచ్చిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులమై పని చేయాలని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కొరివి అరుణ్ కుమార్,పులి ఆంజనేయులు గౌడ్,చర్ల పద్మ,ఎండి చాంద్,బొబ్బిలి విక్టర్,దండి రవీందర్,అహ్మద్ అలీ,అష్రాఫ్,వంగల విద్యా సాగర్,చింతల కిషన్, రాజిరెడ్డి,షబానా మహమ్మద్,జ్యోతిరెడ్డి,ఐజీర్,భారీ,హసీనా,శిల్ప పాల్గొన్నారు.

# ఆడపిల్లలను వేధిస్తే కఠినంగా చర్యలు ఉంటాయి

### - చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**



ఆడపిల్లలను వేధిస్తే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హెచ్చరించారు. గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వేధించిన ఘటనలో శుక్రవారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పాఠశాలల్లో ఉన్న సమస్యల గురించి తనకు సమాచారం ఇవ్వాలని, అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు.

# దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - సమైక్యతా భావం పట్ల అవగాహన కోసమే ర్యాలీ - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:**
భారత దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ ఐక్యత, బందు భావన కలిగి ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు. ప్రజల్లో జాతీయ ఐక్యత, సామర స్యం, దేశభక్తి, సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు. భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని శు క్రవారం పట్టణంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనరెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ పరుగు రన్ ఫర్ యూనిటీ నిర్వహిం చారు. ముందుగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరుగు కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు.



రామగుండం పోలీస్ కమీషనరేట్ నుండి మున్సి పల్ టీ జంక్షన్ వరకు తిరిగి రామగుండంపోలీస్ కమీషనరేట్ గ్రౌండ్ వరకు పరుగు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ సర్దార్ పటేల్ సేవలు, దేశాన్ని ఏక్త బంధంతో కట్టిపడేసిన ఆయన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణ అని, ప్రతి ఒక్కరు ఐక్యతతో, స్ఫూర్తితో ముందుకు సాగితేనే భారత దేశ అభివృద్ధి మరింతగా సాధిస్తుందని అన్నారు. రజాకార్లను విచిన్నం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఏకం చేసి స్వేచ్ఛ వాయువులు పీల్చుకునేల కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు రుణపడి ఉండాలని సినీ నటులు సాగర్ అన్నారు. పటేల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని, అందుకు పోలీసుల సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ సిహెచ్.శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్, సినీ నటుడు సాగర్ తదితరులతో పాటు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మొంథా తుపాను కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు

## - తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత - తెలంగాణ జాగృతి జనంబాట

**సూర్య తిమ్మాపూర్**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మక్తాపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పరిశీలి ంచారు. ఈ సందర్భంగా కవిత మాట్లా డుతూ, మొంథా తుపాను కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకపోవ డం వల్ల ధాన్యం తడిసి, మొలకెత్తి, బూజు పట్టిన పరిస్థితి ఏర్పడింద న్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి, తేమ శాతం ఎక్కువ ఉన్నా సరే ధాన్యం కొనుగోలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఎకరాకు రూ.10,000 పరి హారం సరిపోదని, కనీసం రూ.50,000 ఎకరా కు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కౌలు రైతు ల ధాన్యం కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఐకేపీ సెంటర్ల ఆలస్యాలు తొలగించి



మిల్లర్ల ద్వారా నేరుగా కొనుగోళ్లు జరగాలన్నారు. వర్షాల వల్ల పంట నష్టం విస్తారం గా జరిగిందని, అధికారులు వెంటనే క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి రైతు లను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో

# నూతన కార్యాలయాలు ప్రారంభం

**సూర్య కరీంనగర్**
కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనంలో నూతనంగా తీర్చిదిద్దిన ఏసీపీ (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్) కార్యాలయం, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం, ఏసీపీ రైటర్ కార్యాల యాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ శుక్రవారం అధికారికంగా ప్రారంభించారు. ఇంతకుముందు కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ఏసీపీ కార్యాలయాన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనంలోకి మార్చారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, ఏసీపీ రైటర్ కార్యాలయాల కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చేసి, వాటిని ఆధునీకరించారు. సీపీ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, లాంఛనంగా నూతన కార్యాలయాలను ప్రార ంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, నూతన కార్యాలయ భవనం ద్వారా ట్రాఫిక్ పోలీసు అధికారులకు మెరుగైన పని వాతావ రణం లభిస్తుందని, తద్వారా వారు ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించ గలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ పోలీసులు రోడ్డు నియమాలను అమలు చేయడంలో, అత్యవసర పరిస్థితుల్లో, రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు, క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన అన్నారు. ట్రాఫిక్ పోలీసుల సేవలు విజిబుల్ పోలీసింగ్‌లో అత్యంత ముఖ్యమైనవని సీపీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, వేణుగోపాల్, శ్రీనివాస్ జి లతో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు ఖరీముల్లా ఖాన్, రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# పేద ప్రజల సొంతింటి కల సాకారం చేయడం ప్రభుత్వ లక్ష్యం

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**
పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం లోని ధర్మాజి పేట్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మొట్టమొదటిగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం,గృహ ప్రవేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మ్యాకల సరస్వతి రాజిరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి,ఇంటి ఆడబిడ్డ సరస్వతి కి చీర కట్నంగా ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం అమలు చేయడం తో పేద ప్రజల సొంతింటి కల సాకారం అయిందన్నారు. మండలం లో పైలెట్ గ్రామం గా ధర్మాజీ పెట్ ను ఎంపిక చేయటం జరిగిందనీ,దాదాపు 40 వరకు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. విడతల వారిగా 5 లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాల్లో జమవుతున్నాయనీ,అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గరిబి హటావో,భూ సంస్కర ణలు,బ్యాంకుల జాతీయం,కాలువలు ఇలా అనేక కార్యక్రమాలు ఇందిరా గాంధీ చేపట్టారు అని,దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప నాయ కురాలు ఇందిరా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రావు,కోల శ్రీనివాస్,సురేందర్ నాయక్,అనుపురం శ్రీనివాస్,పాదం రాజు,రవి,శ్రీనివాస్,గంగరాజం, వెంకటేష్,ఉమా మహేష్,రాజీ రెడ్డి,మల్లేష్,ప్రకాష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# నష్టపోయిన రైతులకు అండగా ప్రభుత్వం

## - కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు

**సూర్య హుజురాబాద్ రూరల్**
ఇటీవల మొంథా తుఫాను వల్ల పంటలు నష్టపోయిన రైతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో దెబ్బతిన్న రోడ్లను, పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను వల్ల జరిగిన నష్టాన్ని, పరిస్థితిని అంచనా వేస్తున్నామని, ఇప్పటికే ప్రభుత్వానికి ప్రాథమిక అంచనా నివేదికను అందజేశామని, రైతులెవరూ అధైర్యపడవద్దని అన్నారు. రైతు ప్రభుత్వంగా అన్నదాతలను ఆదుకుంటామని తెలిపారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేయిస్తామని, ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తుఫాను కారణంగా దెబ్బతిన్న వివరాలను అందజేసి ఆదుకుంటామని తెలిపారు. కాగా పలువురు రైతులతో ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సకాలంలో తీసుకునేలా ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, ప్రభుత్వం రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

## - శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై రౌడీషీట్స్ ఓపెన్ చేయండి

## - రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## - నేర సమీక్ష లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య, జగిత్యాల**

నేర నియంత్రణ, శాంతి భద్రత పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన నెలవారి నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణ, విచారణ వ్యవస్థను వేగవంతం చేయడం, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించడం వంటి అంశాలపై విస్తృతంగా సమీక్ష చేశారు. ప్రతి కేసు విచారణ నాణ్యతతో పాటు సాక్ష్యాధారాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యతగా తీసుకొని కోర్టుల్లో దోష నిరూపణ రేటును పెంచేలా కృషి చేయాలి అన్నారు. మహిళా భద్రత, మత్తుపదార్థాల నివారణ , చోరీలు వంటి అంశాలపై క్షుణ్ణంగా విశ్లేషించారు. ప్రతి స్టేషన్‌లో విజబుల్ పోలీసింగ్



పెంచాలని, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి నమ్మకం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల్లో అవగాహన కల్పించడంలో సైబర్ టీములు చురుకుగా పనిచేయాలని సూచించారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించారు. అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ,అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న యువతే లక్ష్యంగా ముమ్మర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్ల పై బారికేడ్స్ ను పెట్టాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ యొక్క సమావేశంలో ఎస్పి డిఎస్పీ వెంకటరమణ ,సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ,డిఎస్పి లు రఘు చందర్, రాములు, రంగారెడ్డి, సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ ముగిసిన ఎకో హరితన్ హాక్తాన్-2025

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ ఎకో హరితన్ హాక్తాన్ 2025 అట్టహాసంగా ప్రారంభం అయి ముగిసింది. ఇటీవల తెలంగాణ గవర్నమెంట్, సెంట్రల్ గవర్నమెంట్ సంయుక్తంగా చేపట్టిన నేషనల్ గ్రీన్ క్రాప్ హరితాన్ ప్రోగ్రాంలో భాగంగా జేఎన్టీయూ మంథని కళాశాలలో హరితాన్ హక్తాన్-2025 ప్రోగ్రాం ని నిర్వహించడం జరిగింది. ఇందులో మొత్తం 22 టీములుగా మంథని కళాశాల, ట్రినిటీ కాలేజ్ నుంచి పార్టిసిపేట్ అయిన విద్యార్థిని, విద్యార్థులు పిపిటి ప్రజెంటేషన్ తో వాళ్ల ఇన్నోవేటివ్ ఐడియాస్ ని షేర్ చేశారు. ఈ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ గా ఉన్న సదానందం, శివకృష్ణ , కావ్య , రాజేష్, మహిపాల్, సాయి దీక్షిత్ నరహరి ,వంశీ కృష్ణలు, 22 టీం లో నుంచి 8 టీంలను ఫైనల్ ఫేస్ కి పంపించారు. ఫైనల్ ఫేస్ లో డాక్టర్ సిహెచ్ శ్రీధర్ రెడ్డి , డాక్టర్ కే సాహూ ఛత్రపతి జడ్జిలుగా హాజరై ఈ 8 టీం లోంచి మూడు టీంలని విజేతలుగా ప్రకటించడం జరిగింది. మొదటి విజేత మహా వర్ధన్ టీం , రెండు విజేతగా రాజ్ కుమార్ టీం, మూడో విజేతగా ట్రినిటీ కాలేజ్ నుంచి వచ్చిన శివాని టీం లని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్ పాల్గొని పార్టిసిపెంట్ సర్టిఫికెట్స్, విజేతలు మొదటి విజేతకు రూ.5000/-, రెండో విజేతకు రూ.3000/-, మూడో విజేతకు రూ.1000/- ప్రైజ్ మనీ అందచేయడం జరిగింది.

## పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

### - సుందరం ఫౌండర్ 'బోనాల'

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండలంలో శుక్రవారం సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకట స్వామి ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. అంబేద్కర్ నగర్ కు చెందిన చిప్పకుర్తి సాగర్ ఇటీవల ప్రమాదవశాత్తు ప్రహారి గోడ మీద నుండి క్రింద పడి కాళ్ళు ఫ్రాక్చర్ కాగా విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి అతన్ని పరామర్శించి రూ.3000/- ఆర్థిక సాయం అందజేశారు. జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పేద కుటుంబానికి చెందిన కందుల రవి అనారోగ్యంతో ఇబ్బంది పడుతుంటే వారిని పరామర్శించి వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ ఫౌండర్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, మాజీ వార్డ్ మెంబర్ జంగపల్లి లక్ష్మణ్, గన్నేవరపు రవి, నామని రాయలింగు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### - రాయికల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి

**సూర్య,రాయికల్**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పంట మొత్తం నేలకొరిగి నీటిపాలైందని,వారం రోజులు అయితే పంట చేతికి వస్తుందని ఆశపడ్డ రైతులకు నిరాశ మిగిలిందని,రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రాయికల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలో కొనుగోలు కేంద్రాల్లో తడిసి పోయిన వరి ధాన్యంను బిజెపి నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయికల్ పట్టణంలోనే కాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని,రాష్ట్ర ప్రభుత్వం వెను వెంటనే యుద్ధ ప్రాతిపదికన పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి రూ.40000 చొప్పున నష్టపరిహారాన్ని అందించాలని కోరారు.ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రైతాంగం పై చిత్తశుద్ధి లేకనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయడం లేదని,కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి రైతు డిక్లరేషన్ హామీకి అనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకాన్ని కూడా తీసుకురాలేదని ఆయన విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో రైతులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కునారపు భూమేష్, ఉపాధ్యక్షులు అల్లె నర్సయ్య,సింగని సతీష్,ఎల్లాగౌడ్, కార్యదర్శి చంద రమేష్,క్కిరం సుదర్శన్,మచ్చ శంకర్ ఐటీ సెల్ కన్వీనర్ కట్కం కిషోర్ పాల్గొన్నారు.

## బిసి నేత సంజయ్ వివాహ వేడుకలో కవిత

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన బిసి ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక సేవకర్త జక్కని సంజయ్ కుమార్ వివాహ హల్దీ వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె సంజయ్ కుమార్‌ను ఆశీర్వదించి, దంపతుల జీవితంలో సుఖసంతోషాలతో నిండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ తుమ్మ వెంకటపతి, టిఆర్ఎస్ నాయకులు నాంపల్లి శంకరయ్య, రజక గ్రామ పెద్దలు, జాగృతి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 231 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో శుక్రవారం పశువుల ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వెటర్నరీ డాక్టర్ మాధవ రావు ఆధ్వర్యంలో సక్రమంగా నిర్వహించారు. గ్రామంలోని పశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన అనంతరం మొత్తం 231 పశువులకు టీకాలు వేశామని ఆయన తెలిపారు. గాలికుంటు వ్యాధి వ్యాప్తిని అరికట్టడం కోసం రైతులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని మాధవరావు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అమర్ ఖాన్, అజహర్, గోపాలమిత్రలు శ్రీనివాస్, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలో భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, దివంగత మహానేత ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## శంకరపట్నంలో ఘనంగా జాతీయ సమైక్య దినోత్సవం

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల లోని కేశవపట్నం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సమైక్య దినోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ ఐక్యత కోసం నిర్వహించిన 2కే రన్‌కు ప్రారంభ సూచన ఇచ్చారు. యువత దేశ ఐక్యత, సోదరభావం, సమాజ అభివృద్ధి పట్ల కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొని దేశ సమైక్యత పట్ల సంకల్పం వ్యక్తం చేశారు.

## ధర్మారం పోలీసుల అద్వర్యం లో 2కె రన్

**సూర్య, ధర్మారం**



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదినం సందర్భంగా స్థానిక ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ అద్వర్యం లో ధర్మారం మండల కేంద్రం లోని సాయి మణికంఠ స్కూల్ నుడి 2కె రన్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో స్థానిక పోలీసులు. నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**సూర్య,రాయికల్5**

రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పటేల్ విగ్రహం నాకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆకుల మహేష్,పటేల్ యూత్ అధ్యక్షులు కోల రాజు,ముఖ్య అతిథులు భారతీయ కిసాన్ సంఘ ఉమ్మడి జిల్లా నాయకులు రావుల లింగారెడ్డి, విశ్వహిందూ పరిషత్ సత్సంగ్ కాయతి గంగాధర్,బీజేపీ బూత్ అధ్యక్షులు ఎనుగంటి నాగరాజు,బీజేపీ సీనియర్ నాయకులు రాజశేఖర్, రవిరాజ్,ఎనిగంటి శంకర్,భూమేష్,రమేష్,మల్లారెడ్డి, గణేష్,నాగిరెడ్డి శంకర్ పాల్గొన్నారు.



# విజిలెన్స్‌లో కృత్రిమ మేథా టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలి

**- హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ - విజిలెన్స్ శిక్షించే వ్యవస్థగా కాదు%% సంస్కరించే వ్యవస్థగా రూపుదిద్దుకోవాలి:**

**- జీఎస్టీ రంగారెడ్డి కమిషనరేట్ ప్రిన్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస రావు - సింగరేణి విజిలెన్స్ వారోత్సవాల్లో ప్రముఖుల సందేశాలు**

**- రానున్న రోజుల్లో దేశంలోని 10 రాష్ట్రాల్లో సింగరేణి కార్యకలాపాలు: సీఎండీ నూనావత్ బలరామ్ నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

అవినీతి అక్రమాలు, నేరాలను నియంత్రించే క్రమంలో విజిలెన్స్ శాఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తే పారదర్శకత, ఉత్పాదకత రెండూ గణనీయంగా పెరుగుతాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శుక్రవారం ఉదయం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ఐదో రోజు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సమావేశానికి సంస్థ సీఎండీ నూనావత్ బలరాం నాయక్ అధ్యక్షత వహించారు. సజ్జనార్ మాట్లాడుతూ “అవినీతి, అక్రమాలు తగ్గాలంటే వ్యవస్థల్లో మౌలిక మార్పులు అవసరం. లోపభూయిష్టమైన విధానాలు అక్రమాలకు దారితీస్తాయి. కాబట్టి వ్యవస్థను పటిష్టపరచి, మంచి అలవాట్లు, పద్ధతులను అమలులోకి తేవాలి,” అని పేర్కొన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. సింగరేణి సంస్థతో తనకు 25 సంవత్సరాల అనుబంధం ఉందని పాత జ్ఞాపకాలను గుర్తు చేశారు. నేడు దేశ జీడీపీ పెరుగుదలలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర ఎంతో ఉందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ యువ సీఎండీ నూనావత్ బలరాం నాయక్ సారథ్యంలో పలు వ్యాపార విస్తరణ చర్యల ద్వారా గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ దిశగా మరింత వేగంగా ఎదగాలి అని ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, మార్పు స్వీకరించడంలో వెనుకబడ్డ అనేక కంపెనీలు మూతపడ్డాయని గుర్తుచేసి, సింగరేణి ఉద్యోగులు సవాళ్లను స్వీకరించి, తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని



సూచించారు. విజిలెన్స్ విభాగం ఇతర సంస్థల్లో అమలు చేస్తున్న మంచి పద్ధతులను స్వీకరించడం ద్వారా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

### విజిలెన్స్ అంటే శిక్షించే శాఖ కాదు:-

**- సంస్కరించే శాఖగా రూపుదిద్దుకోవాలి**

**- జి. శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ కమిషనర్, జీఎస్టీ రంగారెడ్డి కమిషనరేట్**

విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో మరొక ముఖ్య అతిథిగా పాల్గొన్న జీఎస్టీ రంగారెడ్డి కమిషనరేట్ ప్రిన్సిపల్ కమిషనర్ జి .శ్రీనివాసరావు మాట్లాడుతూ... నేటి ఆధునిక పరిస్థితుల్లో విజిలెన్స్ శాఖ అంటే శిక్షించే వ్యవస్థగా కాకుండా సంస్కరించే శాఖగా రూపు దిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఉద్యోగి చేయాల్సిన ప్రతి కార్యకలాపాన్ని స్థిరంగా మరియు నిర్దేశిత ప్రమాణాల ప్రకారం ఎలా నిర్వహించాలో తెలిపే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోసీజర్సు ను రూపొందించాలని సూచించారు. దీనివల్ల పొరపాట్లు జరగడానికి అవకాశం ఉండదని, అలాగే అవినీతిని నిరోధించవచ్చని పేర్కొన్నారు. విజిలెన్స్ శాఖ అవినీతి అక్రమాలను అడ్డుకునే క్రమంలో అత్యుత్సాహం తో నిజాయితీగా పనిచేసే అధికారులను మాత్రం భయపెట్టకూడదని అభిప్రాయపడ్డారు. దీనివల్ల విజిలెన్స్ యొక్క అసలు లక్ష్యం పక్కదారి పడుతుందన్నారు. బాగా పనిచేసే అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసలు అవసరమని, ఇవి వారు మరింత బాగా పనిచేయడానికి ఉపయోగపడతాయన్నారు. ఉద్యోగులకు తెలియకుండా పొరపాట్లు జరిగినప్పుడు వాటిని సరిదిద్దుకునే అవకాశాన్ని ఉద్యోగులకు కల్పించాలన్నారు. తాము పనిచేస్తున్న పనికి జీతం తప్ప వేరే ఇంకా ఏమీ ఆశించని స్థాయికి ఉద్యోగులు తమ ఆలోచనలు మార్చుకోవాలని, అప్పుడు విజిలెన్స్ శాఖ అవసరం ఉండదు అన్నారు. ప్రతి ఉద్యోగి ప్రశాంతంగా తమ బాధ్యతలు నిర్వహించాలని, ప్రలోభాలకు లోను కాకూడదని పేర్కొన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సింగరేణి సీఎండీ నూనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ చేపడుత ున్న వ్యాపార విస్తరణ చర్యలను వివరించారు. ఉద్యోగుల్లో క్రమశిక్షణ తీసుకురావడం కోసం, పని గంటల సద్వినియోగం కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నామని, వ్యవస్థలను మరింత పటిష్ట పరిచేందుకు ఈసారి విజిలెన్స్ వారోత్సవాలలో ప్రముఖులను ఆహ్వానించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో దేశంలోని 10 రాష్ట్రాల్లోనూ కార్యకలాపాలు నిర్వహించేలా, అలాగే అంతర్జాతీయంగా ఖనిజ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునేలా విస్తరణ ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పి అండ్ పి), గౌతమ్ పోట్రు(పా), మోకాళ్ళ తిరుమల రావు(ఈఅండ్ఎం), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్, జిఎం(కో-ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.




## భారతదేశ ఐక్యతకు మార్గదర్శకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- పటేల్ జయంతి సందర్భంగా ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం.**

**సూర్య జగిత్యాల**

భారత దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతీయులందరికీ మార్గదర్శకుడని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్పి ,పోలీస్ అధికారులు పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ యొక్క కార్యక్రమం లో డిఎస్పి లు వెంకటరమణ, వెంకటరమణ, రఘు చందర్,రాములు మరియు సి.ఐ లు ఎస్.ఐ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతి ఐక్యతకు స్ఫూర్తి సర్దార్ పటేల్

**- బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు.**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారతదేశానికి స్వాతంత్రం వచ్చాక దేశంలోని 565 సంస్థానాలను విలీనం చేసిన సమైక్యతవాది సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు అన్నారు. సర్దార్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్ నుండి ర్యాలీగా వెళ్లి కొత్త బస్టాండ్ వద్ద గల సర్దార్ వల్లాభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ మొట్టమొదటి హెూం శాఖ మంత్రిగా వారు తీసుకున్న నిర్ణయాల వల్లనే ఈనాడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తుకారాం గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శులు సాంబార్ కళావతి, బెజ్జారపు లవన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికల నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ సుంచ సురేష్, మర్రిపల్లి సత్యం పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, కురుమ మల్లారెడ్డి, మండల అధ్యక్షులు ఇట్నేని రమేష్, కుమ్మరి తిరుపతి, గోపతి జనార్ధన్, మాడవెని శ్రీధర్, చొప్పరి విజయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము నాయకులు రాగిళ్ల సత్యనారాయణ, కాయితి శంకర్, మంచే రాజేష్, ఆకుల రంజిత్, రాపర్తి రాజు, బైరి రాజేందర్,మామిడాల రాజకుమార్, జంబుక శివ, ముద్దం గంగారెడ్డి, భారతపు లింగ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం ప్రభుత్వం కృషి.

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.**

**సూర్య జగిత్యాల**



విప్లవాత్మక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో చిత్ర పటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిరి నాగభూషణం, కోల శ్రీనివాస్, రవీందర్ రావు,ఏనుగు మల్లారెడ్డి, నక్కల రవీందర్ రెడ్డి ,రాజిరెడ్డి ,శేఖర్ గౌడ్ ,చెట్పల్లి సుధాకర్, రామ్మోహన్ రావు, శ్రీనివాస్ రెడ్డి ,మహేశ్వర రావు, ముత్తన్న, మల్లన్న, గంగారెడ్డి, కత్రోజ్ గిరి,రంగు మహేష్, రాజేశ్వర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బోనగిరి నారాయణ,చాంద్ పాషా, సత్తన్న, ఫిరోజ్ ,స్వామి,రాజు, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## అడ్రియాల గని పై ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఏపిఎ డివిజన్ అడ్రియాల గని పై ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ ఇప్ప గంగాధర్ ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ క్రాంతి, జిఎం కమిటీ మెంబర్ బండి భాస్కర్, రాజు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆర్గనైజ్ సెక్రటరీ రంజిత్, అసిస్టెంట్ సెక్రటరీలు కేత శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, సేఫ్టీ కమిటీ సభ్యులు రూప్ సింగ్, నాగేందర్, షిఫ్ట్ ఇన్చార్జిలు మహేష్, శేఖర్, సుమన్, బోడ రవి, మధు చారి, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## దేశం కోసం ఇందిర గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

**సూర్య,రాయికల్**



భారతదేశం కోసం ఇందిర గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం అని,ప్రాణ త్యాగం చేసిన వీర వనిత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అని బ్లాక్ కాంగ్రెస్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి,మ్యాకల రమేష్ అన్నారు.శుక్రవారం రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పట్టణ,మండల,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలి వచ్చి ఇందిర గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు తంగేళ్ల రమేష్, ఎద్దండి భూమారెడ్డి, కొయ్యేడి మహిపాల్,దాసరి గంగాధర్, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, షకీర్,శ్రీకాంత్,కొమ్ముల ఆది రెడ్డి, మోబిన్, రాకేష్ నాయక్,భూమా గౌడ్,తలారి రాజేష్,మండ రమేష్, సుధాకర్ రెడ్డి, గోపాల్, రాజారెడ్డి,మసూద్, రాజేందర్,గుండేటి ఆనందం,అశోక్, శివ,రాజేష్,సంతోష్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

**సూర్య గంగాధర**

గంగాధర మండలంలోని ప్రజా కార్యాలయం లో కాంగ్రెస్ మండలాధ్య క్షుడు పురుమాళ్ళ మనోహర్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారతదేశ ప్రదానిగా ఎన్నో సేవాలందిం చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈపీ ఆపరేటర్ ‘మోత్కూరి’ కి ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ఈపి ఆపరేటర్ మోత్కూరి.వెంకటేశ్వర్లు సేవలు గణనీయమని సింగరేణి ఆల్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య అన్నారు. ఆయన శుక్రవారం పదవీ విరమణ పొందిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. సింగరేణి కంపెనీలో సుదీర్ఘంగా 35 సంవత్సరాలు యాజమాన్యం ఆదేశాల మేరకు క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేసి సింగరేణి కంపెనీ అభివృద్ధిలో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆల్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యకులు వేగోళపు మల్లయ్య, జాయింట్ సెక్రటరీ తోట మొండయ్య, సెక్రటరీ పట్నం సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించగలం..

**సూర్య బోయినపల్లి..**



మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్లో శు క్రవారం రోజు బోయిన్పల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బాలికలకు డాక్టర్ కార్తీక్ వారి బృందం ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించగ లమని, ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని, అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాష్ టెక్నిక్, ఎనీమియా పై పిల్లలకు అవగాహన కల్పించారు. హాస్టల్ కిచెన్ పరిశీలించి పిల్లలకు పరిశుభ్రమైన ఆహారము అందించలనీ, వంట వర్కర్స్ కి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమ ంలో కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు లింగవ్వ, హెల్త్ సూపర్వైజర్ హేమలత, అశోక్ , ఆరోగ్య కార్యకర్త ఉషా దేవి, ఆశ వర్కర్ లత, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల ముగింపు

**- ఎస్ఐ చేతుల మీదుగా పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నదానం**

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో గత 37 వారాలుగా జరుగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం ప్రత్యేక కార్యక్రమంగా జరిగింది. పోలీస్ అమరవీరుల వారోత్సవాల ముగింపు సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఆధ్వర్యంలో దుర్గామాత సేవాసమితి వారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేయడం పై ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి, దుర్గా మాత సేవా సమితి సభ్యుల సేవా కార్యక్రమాలను



అభినందించారు. ?ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ మొదటిసారిగా దేవాలయాన్ని సందర్శించిన ఎస్ఐ ని శాలువాతో సత్కరించి, అమ్మవారి ఫోటోను బహుకరించారు. స్వయంభు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి భక్తుల కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుందని తెలిపారు. అంతేకాక ఆలయ ఆవరణలో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, ప్లాస్టిక్ గ్లాసులు, పేపర్ ప్లేట్లు వాడకుండా మోదుగాకులలో భోజనాలు వడ్డిస్తున్నామని వివరించారు. అనంతరం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, గణేష్ కళా బృందం అధ్యక్షుడు గోనెల పెద్దన్న, అమ్మ ఫౌండేషన్ సభ్యులు బండారి సందీప్, మేకల కోమాల్ రెడ్డి, పల్లేర్ల కిరణ్, కర్రె వెంకట నర్సయ్య, గోనెల మొండయ్య, గోనెల అఖిల్, గంధం సుమన్, రాయణవేణి చిన్న అనిల్, కర్రె స్వామి, రాయణవేణి రాజు, దూలం కనుకయ్య తో పాటు భగవత్ బంధువులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు వరి పంట నష్టపోయిన కౌలు రైతు.

**- అప్పులు చేసి పంట వేశానన్న రైతు తిరుపతిరావు.**

**- ప్రభుత్వం ఆదుకోవాలని రైతు దంపతుల విజ్ఞప్తి.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన కౌలు రైతు పేరాల తిరుపతిరావు 15 ఎకరాల్లో వేసిన వరి పంట పూర్తిగా నేలమట్టం అయిందని ప్రభుత్వము సర్వే చేసి నష్టపారు ఇవ్వాలని తిరుపతి రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల రెండు రోజులపాటు కురిసిన అకాల వర్షాలకు 15 ఎకరాల్లో వేసిన వరి పంట పూర్తిగా నేలమట్టం అయిందని ఆవేదన చెందాడు. లక్షలాది రూపాయల అప్పుచేసి పెట్టుబడి పెట్టి రెండు రోజుల్లో కోత కోసి ఇంటికి రావలసిన వరి పంట నీటిలో మునిగి మొలకెత్తుతుందని దీంతో సర్వం నష్టపోయామని బాధిత కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు అధికారులు ఎవ్వరు వచ్చి నష్టపోయిన తమ పంటపై సర్వే చేయలేదని రైతు దంపతులు తెలిపారు. ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలకు తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని కంటతడి పెట్టారు. తాము మొత్తం 25ఎకరాల్లో వరి పంట వేశానని రైతు పేర్కొన్నారు. నష్టపోయిన బాధిత రైతును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని దొబ్బల బాబు ప్రభుత్వాన్ని కోరారు.

## వర్షాలకు నీట మునిగిన వరి పంటలు.

**- ప్రభుత్వం ఆదుకోవాలని సుందరగిరి రైతుల విజ్ఞప్తి.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రభుత్వం సర్వే చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన తాళ్లపల్లి కొమురయ్యకు చెందిన 5ఎకరాలు,కక్కెర్ల హనుమన్లు కు చెందిన 2ఏకరాలు,కక్కర్ల రాజయ్యకు చెందిన 3ఎకరాలు,కక్కేర్ల రాజుకు చెందిన 2ఎకరాలు,తాళ్లపల్లి వెంకన్నకు చెందిన 2ఎకరాలు,కక్కెర్ల నారాయణ కు చెందిన 2ఎకరాల వరి పొలాలు వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులకు ఎవరికి ఫోన్ చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని, ఇది చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సర్వే చేసి ఎకరాన 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లెలించాలని ప్రభుత్వానికి రైతులు విజ్ఞప్తి చేశారు.

## రన్ ఫర్ యూనిటీ

**సూర్య - సుల్తానాబాద్**



ఉక్కు మనిషి, భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సుల్తానాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో 2 కె రన్ నిర్వహించారు. ఎస్సై శ్రవణ్ కుమార్, అశోక్ రెడ్డి పోలీసులతో పాటు పట్టణానికి చెందిన పలువురు యువకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో 2 కె రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎసై శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రన్నింగ్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని, శరీరానికి వ్యాయామం అవసరమని అన్నారు.




## ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

**- ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఉక్కు మనిషి అని అందరూ అంటారని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం జిఎం కార్యాలయం ఆవరణలో "జాతీయ ఐక్యతా దినోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించు కున్నారు. అనంతరం అధికారులు, సిబ్బంది ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం నాయకుడు కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, ఎస్వోటు జిఎంలు బండి సత్య నారాయణ, ఎం.రామ్మోహన్, విభాగాధిపతులు రాజారెడ్డి, మురళి కృష్ణ, సుదర్శనం, సి.జె.సురేఖ, రాజేశ్వరి తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తనిఖీ కమిటీల పేరుతో ఉపాధ్యాయులను విద్యా బోధనకు దూరం చేయొద్దు

**- పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలోని ప్రభుత్వ, జిల్లాపరిషత్ పాఠశాలలో పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయుల కమిటీలు వేసి దాదాపు జిల్లా వ్యాప్తంగా 54 మంది ఉపాధ్యాయులను తనిఖీ కమిటీలు సభ్యులుగా వేసి విద్యా బోధనకు దూరం చేయడం సబబు కాదని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తవాడ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగు ప్రభాకర్ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ జిల్లాలో 10 తనిఖీ కమిటీలు దాదాపు 54 మంది ఉపాధ్యాయులు విద్యా సంవత్సరం చివరి వరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేసి వారు పనిచేసిన పాఠశాలకు దూరం కావడం వల్ల విద్యా బోధన కుంటుపడుతుంది. అందుకే జిల్లాలో ఖాళీగా ఉన్న పర్యవేక్షణ అధికారి పోస్టులను భర్తీ చేసి తనిఖీలు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ప్రభాకర్ సేవలను కొనియాడారు. అనంతరం ప్రభాకర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజ కిషన్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ రావు, తిరుపతి ఉపాధ్యాయులు శోభన్, అనిత, వేణు గోపాల్, మహేందర్, రమేష్ ఆలీం వాసు తిరుపతి అక్బర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్షణ కోసం వ్యాయామం తప్పనిసరి

**- పెగడపల్లి ఎస్సై ఈ కిరణ్ కుమార్**

**సూర్య పెగడపల్లి**



ప్రతి ఒక్కరి తమ ఆరోగ్య రక్షణ కోసం వ్యాయామం తప్పనిసరని ఎస్ఐ ఈ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. జాతీయ ఐక్యత దినోత్సవం లో భాగంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా 2కే రన్ చేపట్టగా ఇందులో పాల్గొన్న ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ యువత చేతిలో దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత సన్మార్గంలో పయనిస్తూ దేశ సమగ్రతకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవలకు వీడ్కోలు.

**- వసంత్ శర్మ ఘన సన్మానం.**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



సిరులతల్లి సింగరేణిలో 35 సంవత్సరాలపాటు విశిష్ట సేవలందించిన జిడికె%-%11 ఇంక్లైన్‌కి చెందిన మృదు స్వభావి, కార్యదీక్షాపరులు రుద్రభట్ల వసంత్ శర్మ (అమ్మవారి ఆలయ పూజారి) శుక్రవారం 31-10-2025 నాటికి ఉద్యోగ విరమణ చేశారు. తన సుదీర్ఘ సేవా కాలంలో సహోద్యోగులందరికి ఆదర్శంగా నిలిచిన వసంత్ శర్మ ఈ సందర్భంగా ఘన సన్మానం నిర్వహించారు. కుటుంబ సభ్యులు భార్య రుద్రభట్ల సురేఖ వసంత్ శర్మ, కూతుళ్లు%-%అల్లుళ్లు యగ్నంభట్ల సమత %-% రాజశేఖర్, పెండ్యాల హరిత %-% ఆదిత్య, మనుమలు మనుమరాళ్లు శ్రీముఖి, హరికేశ్, శ్రీదాతి ఆనందం వ్యక్తం చేశారు. గని ఏజెంట్ చిల్కా శ్రీనివాస్ , మేనేజర్ మల్లేష్ , ఇతర అధికారులు, కార్మిక సంఘ ప్రతినిధులు, కార్మికులు, కుటుంబ సభ్యులు పాల్గొని శర్మ శుభాకాంక్షలు తెలిపారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**సూర్య,రాయికల్**



మండలం లోని కిష్టంపేట గ్రామంలో సుమారు 120 పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ వ్యాధి ప్రధానంగా వ్యాధి గ్రస్త జీవాల నుండి ఆరోగ్యమైన జీవాలకు సోకుతుందనీ,ఈ వ్యాధికి కారణమైన వైరస్ వ్యాధి గ్రస్త జీవాల లాలాజలంలో,విసర్జితాలలో ఉంటుందనీ,పశువులను రవాణా చేసే సమయంలో కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుందన్నారు. వ్యాధి సోకిన పశువులలో జ్వరం 103 నుండి 105 %ఫ్% వరకు ఉంటుందనీ, నోటిలో,కాలి గిట్టలలో పుండ్లు ఏర్పడుతాయనీ,వ్యాధి సోకినపుడు చూడి పశువులు ఈడ్చుకు పోయే అవకాశం కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్లు మిర్యాల నాగేందర్ రెడ్డి,వాసం శివ కుమార్ ,కార్యాలయ సహాయకులు షేక్ అహ్మద్,పోచయ్య , రైతులు వెంకట సుబ్బారావు,మంగళవారం మహేష్ వెంకటేశం,మందుల రాజాం తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత చెప్పేందుకే 'రన్ ఫర్ యూనిటీ'

**- వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం**

**- సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహణ**

**సూర్య, వేములవాడ**




సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండల పరిధిలో మర్రిపల్లి గ్రామం కస్తూరిభా విద్యాలయం నుండి మర్రిపల్లి బస్టాండ్ వరకు "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో భాగంగా 2 కె రన్ నిర్వహించడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ సర్దార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవంలో భాగంగా ప్రజలకు పటేల్ చేసిన సేవలు తెలియజేయాలని ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం,రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్ లు రాజశేఖర్, సతీష్, రమేష్,ఆరిఫ్, దేవరాజు, వినయ్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, యువత, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలి

## - మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ - జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం

**సూర్య, వేములవాడ**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బంజారా నగర్ లో వేములవాడ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లు మాట్లాడుతూ యువకుడు, విద్యావంతుడు స్థానికుడు నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లను కోరారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం



కాంగ్రెస్ పార్టీ అంతా నవీన్ యాదవ్ కు అండగా ఉంటామని తెలిపారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రతి ఒక్క నిరుపేదకుడికి అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, అందులో భాగంగా 200 యూనిట్లకే ఉచితంగా కరెంటును అందించడం జరుగుతుందని గుర్తుచేశారు. ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య, బిసి సెల్ నియోజకవర్గం ఇంచార్జ్ అంబాటి చంద్రశేఖర్ యాదవ్, మైనార్టీ నాయకులు అక్రమ్ ఉన్నారు.

### అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన

**సూర్య, చొప్పదండి**
చొప్పదండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 15 లక్షల రూపాయల నిధులు, నూతన వాకింగ్ ట్రాక్



నిర్మాణానికి 3 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి శుక్రవారం స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మారు పేరన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం వాకర్స్ టీం సభ్యులు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేను చొప్పదండి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడిగా సరిపల్లి కార్తీక్

#### - 71 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు కైవసం

#### - సంఘ సభ్యులకు కార్తీక్ కృతజ్ఞతలు

**సూర్య,వేములవాడ**
వేములవాడ పట్టణంలో శుక్రవారం హోరాహోరిగా జరిగినట్రాక్టర్ల సంఘం కార్యవర్గ ఎన్నికలలో సరిపల్లి కార్తీక్ భారీ ఘన విజయం మెజారిటీతో గెలుపు కైవసం



చేసుకున్నాడు. ఈ ఎన్నికల్లో మొత్తం ఓటర్ల సంఖ్య 218 ఉండగా, 203 ఓట్లు పోల్ అయ్యాయి. ఇందులో అనుముల బాలయ్యకి 66 ఓట్లు రాగా, సరిపెల్లి కార్తీక్ కి 137 ఓట్లు వచ్చాయి. దీంతో సరిపల్లి కార్తీక్ 71 ఓట్ల భారీ మెజారిటీ దక్కింది. ఈ సందర్భంగా సరిపెల్లి కార్తీక్ మాట్లాడుతూ వేములవాడ పట్టణ ట్రాక్టర్ అసోసియేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందించిన ప్రతి ఒక్క సభ్యుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు. రాబోయే రోజుల్లో ట్రాక్టర్ యూనియన్ ని మరింత బలోపేతం చేసి, యూనియన్ సమస్యలపై పోరాడుతానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ అసోసియేషన్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### భారతదేశాన్ని ఐక్యం చేసిన మహానుభావుడు వల్లబ్ భాయ్ పటేల్

#### - ఇంచార్జ్ జీఎం రాముడు

**సూర్య, సెంటినరీ కాలనీ**
భారతదేశాన్ని ఐక్యం చేసిన మహానుభావుడు వల్లబ్ భాయ్ పటేల్ అని ఆర్జీ-2 ఇంచార్జి జిఎం రాముడు అన్నారు. ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్



150వ జయంతి వేడుకలు నిర్వహించారు. వల్లబ్ భాయ్ పటేల్ చిత్రపటానికి ఇంచార్జి జిఎం రాముడు పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి మొదటి హోం మంత్రిగా పని చేసిన ఆయన దేశానికి ఎంతగానో సేవ చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ నాయకులు జిగురు రవీందర్, ఏరియా అధికార ప్రతినిధి %డ% డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావు, ఐఈడీ డిజిఎం చంద్రశేఖర్, సివిల్ డిజిఎం ధనంజయ్, వర్క్ షాప్ డిజిఎం రామిరెడ్డి, ఏరియా సర్వే ఆఫీసర్ బంధోపాధ్యాయ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మొహమ్మద్, డివైపిఎం వంశీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్.సాధన్, ఐటీ మేనేజర్ అశ్విని, జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### 44 ఏళ్ల సుదీర్ఘ సేవలు అందించిన కనకయ్య కు ఘన సన్మానం

**సూర్య, వీణవంక**
షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో గత 44 సంవత్సరాలుగా వంట మనిషిగా సుదీర్ఘ సేవలు అందించిన




కత్తెరమల్ల కనకయ్య ఉద్యోగ పదవి విరమణ సందర్భంగా వీణవంక మాల సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాల సంఘం సభ్యులు మాట్లాడుతూ కనకయ్య తమ సుదీర్ఘ ఉద్యోగ బాధ్యతలో ఎదురైన ఎన్నో ఒడిదుడుకులను ఓర్చుకున్నారని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో వీణవంక మాల సంఘం అధ్యక్షుడు వోరెం రవీందర్, గౌరవ అధ్యక్షులు భోగం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసు సునీల్, మాజీ ఉప సర్పంచ్ వోరెం భాను చందర్, కమిటీ సభ్యులు సమిండ్ల చిట్టి, భోగం పేతురు, కొండ్ర రాజ్ కుమార్, కడబండ ప్రవీణ్ కుమార్, వోరెం సాగర్, వోరెం కన్నా, సమిండ్ల వేణు, వోరెం అభిలాష్, భోగం సృజన్, వోరెం సుమన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం

#### - కాంగ్రెస్ నివాళి

**సూర్య, వీణవంక**
దివంగత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు.



మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ?ఎండి. సాహెబ్ హుస్సేన్, ?మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్, ?గంగాడి రాజి రెడ్డి, ?కుర్మిండ్ల తిరుపతయ్య,?మాజీ సర్పంచులు కర్ర తిరుపతి రెడ్డి, పర్లపల్లి రమేష్, నాయకులు గుంటి రవీందర్, దుర్గం బిక్షపతి, మ్యాడగోని కుమారస్వామి, ?యువజన నాయకులు ఒరెం అఖిల్ పాల్గొన్నారు.

### సెల్ ఫోన్ అందజేత

**సూర్య, వీణవంక**
వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన కాసార్ల సుధాకర్ పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను వీణవంక పోలీసులు సిఈఐఆర్ టెక్నాలజీ స్వాధీనం చేసుకుని శుక్రవారం బాధితునికి ఎస్ఐ ఆవుల తిరుపతి అందించారు. కాసార్ల సుధాకర్ అక్టోబర్ 5వ తేదీన సెల్ ఫోన్ పోగొట్టుకోగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ రఘుపతి సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని కాసార్ల సుధాకర్ కు ఎస్ఐ అప్పగించారు.

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గో పూజ మహోత్సవం.

**సూర్య, రాయికల్**
విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో శ్రీ సీతారామ ఆలయంలో గోపాష్టమి దినోత్సవ సందర్భంగా గో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా మహిళలు,విశ్వ హిందూ పరిషత్ సభ్యులు గోవును అలకరించి,గో మాతకు పండ్లు తినిపించి,గో మాతకు నమస్కరించి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల బిజెపి అధ్యక్షుడు ఆకుల మహేష్,రామాలయ చైర్మన్ కోల రాజు,ముఖ్య అతిథులు జిల్లా బి.కే.ఎస్. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రావుల లింగారెడ్డి,విశ్వహిందూ పరిషత్ సత్సంగ్ కాయితీ గంగాధర్,భక్తులు అయిల్నేని భీమ రెడ్డి,ఇద్దాం స్వామిరెడ్డి,ఎనుగంటి నాగరాజు, ఇద్దాం గంగారెడ్డి,మూడపెల్లి రమేష్,మహిళలు పాల్గొన్నారు.

### వీణవంకలో 2 కె రన్

**సూర్య, వీణవంక**
పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా వీణవంక పోలీస్ స్టేషన్, బస్టాండ్ వద్ద నుండి



నర్సింగాపూర్ గ్రామం వరకు 2కె రన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వీణవంక తహశీల్దార్ అనుపమ రావు, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీ నారాయణలు పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించామని, ఇందులో పాల్గొన్న యువకులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్, ఎస్ఐ ఆవుల తిరుపతి, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ సునీల్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, సాహెబ్ హుస్సేన్, ప్రభాకర్, బత్తిని నరేష్ గౌడ్, సతీష్ యాదవ్, అనిల్ రెడ్డి, రమేష్, పున్నమి చందర్, బుర్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సమాజంలో పౌరులంత సమానులే

**సూర్య, పెగడపల్లి**
సమాజంలో పౌరులంతా సమానులేనని మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఆర్ ఐ జమునలు అన్నారు. మండలంలోని



నంచర్ల గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీతారామచంద్ర దేవాలయంలో సామూహికంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సమాజంలో పౌరులంతా సమానమేనని, కుల వివక్ష, అంటరానితనం, కులం పేరుతో దూషిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

#### - రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన అమలు చేయండి

#### - కలెక్టర్ ను కోరిన బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి

**సూర్య-గోదావరిఖని**
మొంథా తుఫాన్ ప్రభావంతో రామగుండం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నేలకొరిగిన పంటలను శుక్రవారం భారతీయ



జనతా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పరిశీలించి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షంతో నష్టపోయిన పంటలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి నష్టపోయిన రైతులకు ఎకరానికి వచ్చే పంట దిగుబడిలో మొత్తానికి కనీస మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన పంట నష్టం జరిగినప్పుడు రైతులకు భీమా అందడం లేదని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బిజెపి అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్, వేల్పుకొండ సంపత్, గొల్లూరి పురుషోత్తం, ఆలకుంట మల్లేష్, తీగుట్ల నవీన్, ఉప్పుల నీలయ్య, తోట మహేష్, మల్లెత్తుల శంకర్, సంతపురి మహేష్, జెట్పల్ తిరుపతి, పోరండ్ల నాగరాజు, శశి, సురేష్ పాల్గొన్నారు.

### సమయ పాలన లేని పశు వైద్యశాల రైతుల్లో ఆగ్రహం

#### - మధ్యాహ్నం వరకే తాళం అధికారుల గైర్హాజరు పశుసంపద సేవలకు గండం

**సూర్య, ముత్తారం**
సమయపాలనలేని పశు వైద్యశాల సిబ్బందిపై ఆగ్ర హం వ్యక్తం చేస్తున్న రైతులు. ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పశువైద్యశాలలో నిర్లక్ష్యం రోజు రోజుకూ పెరుగుతోంది. మండల పరిధిలో వందలాది పశుపాలకులు సేవలు పొందే ఈ కేంద్రం ప్రస్తుతం ప్రతిరోజూ మధ్యాహ్నం వరకే మూసివేయబడుతోంది.




దీనివల్ల అత్యవసర సమయంలో పశువులకు చికిత్స పొందలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక రైతుల వివరాల ప్రకారం పశు వైద్యాధికారి కొంతకాలంగా హాజరుకావడం లేదు. ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. కేవలం అటెండర్ కొద్దిసేపు హాజరై మధ్యాహ్నం కాగానే తాళం వేసి వెళ్లిపోతున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు.మండలంలో రైతులకు పశువులే జీవనాధారం. పశు వైద్యశాల మధ్యాహ్నం తాళం వేసి ఉంటే, ఈ సదుపాయం ఎందుకు అని రైతులు ప్రశ్నిస్తున్నారు.గ్రామస్థులు, రైతులు జిల్లా పశుసంపద శాఖ అధికారులు తక్షణం చర్యలు తీసుకుని పశువైద్యశాల రోజంతా పనిచేసేలా చూడాలని, హాజరుకాని అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నష్టపోయిన రైతులకు భరోసా కల్పించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం.

**- తడిసిన వరి ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి.**

**- ముల్కనూర్ లో నష్టపోయిన వరి పంటలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు**

**సూర్య చిగురుమామిడి**

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి భరోసా కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మునిగిన వరి పంట వద్ద రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే కనీసం ధైర్యం చెప్పే వారు లేక రైతులు విలవిలలాడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ధ్వజమెత్తారు. చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామంలో శుక్రవారం భారీ వర్షాలతో నష్టపోయిన పత్తి,వరి రైతులను పరామర్శించి,ధాన్యం కొనుగోలు సెంటర్ ను సందర్శించారు.అనంతరం మామిడి అంజయ్య మాట్లాడుతూ నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి వారికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మండలంలోని 17గ్రామాల్లో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, పంటలు



నష్టపోయిన రైతులను పట్టించుకునే వారు లేక రైతులు మానసికంగా కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవసాయ శాఖ అధికారులచే ప్రతి గ్రామంలో సర్వే చేయించి నష్టపోయిన రైతుల పేర్లను రికార్డు చేసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం వరి పంటకు 50వేలు, పత్తి పంటకు 40వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతులతో కలిసి రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఉంటుందని అంజయ్య స్పష్టం చేశారు.బరిగెల సంపత్ అనే కౌలు రైతు పంట నష్టపోయిందని,మంత్రి పొన్నం ప్రభాకర్ వచ్చి పరమార్శిస్తాడనుకుంటే,కనీసం అధికారులు కూడా రాలేదని గుండెలు విలిసేలా రోదించారు. కౌలుకు తీసుకుని అప్పులు చేసి పంట వేస్తే చేతి కచ్చే సమయంలో నీటిపాలైందని ప్రభుత్వం ఆదుకోవాలని కంటతడి పెట్టారు. కయ్యం సారంగం అనే రైతు మాట్లాడుతూ రెండు రోజుల్లో ఇంటికి చేరాల్సిన వరి పంట సైతం నీటిపాలైందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, నాయకులు సాంబారి కొమురయ్య,పెసరి రాజేశం,రామోజు కృష్ణమాచారి,మారెళ్ళ కొమురయ్య,బరిగెల సదానందం,శ్యామకూర సంపత్ రెడ్డి,గుండ నరసయ్య, భూస ఆయిలయ్య,పందిపెల్లి బాబు,మద్రి కుమార్, ముంజ ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ, ఏఐటీయూసీ కార్మిక హక్కుల సాధనలో అగ్రగామిగా నిలిచిందని, మోదీ ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంగా తిరుపతి, కడారి బీరయ్య, కేంసారం శ్రీనివాస్, గుర్తురి శ్రీనివాస్, పైడిపల్లి రాజు, నన్నవేని కొమురయ్య, రేగుల కుమార్, బుచ్చయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్పీ శంకర్ సింగ్‌కు ఘన సన్మానం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ విభాగం ఏఎస్పీ టి. శంకర్ సింగ్ పదవీ విరమణ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పోలీసు సేవలు సవాళ్లతో కూడు కున్నవైనా, అవి సమర్పణతో పూర్తి చేయడం గర్వకారణమని అన్నారు. శంకర్ సింగ్ సేవలను కొనియాడి, ఆయన భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్, అసోసియేషన్ అధ్యక్షుడు మామిడి సురేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన సర్దార్ పటేల్ 150వ జయంతి

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉక్కుమనిషి సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.వనవాసి కళ్యాణ్ పరిషత్ తెలంగాణ ప్రాంత శ్రద్ధా జాగరణ ప్రముఖ్ పరుశరామ్ పాల్గొన్నారు. పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, రాపర్తి శ్రీనివాస్, గోలి పూర్ణచందర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయాల్, అప్పిడి వకుళాదేవి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## జాగృతి జనంబాట ఎవరికోసం..?

**- కరీంనగర్ జిల్లా యువకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్**

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా యువకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ, "జాగృతి జనంబాట ప్రజల కోసం కాదు, రాజకీయ పునరాగమన యాత్ర మాత్రమే" అని విమర్శించారు.గతంలో తమతో కలిసి పనిచేసిన కార్యకర్తలను నిర్లక్ష్యం చేసిన వారు ఇప్పుడు ప్రజల దగ్గరకు రావడం నటనగా మారిందని, బీసీల పేరుతో జరుగుతున్న ఈ యాత్ర వాస్తవానికి పేదల అభివృద్ధి కోసం కాదని తెలిపారు. "జాగృతి హఠావో %-% తెలంగాణ కో బచావో" అంటూ అజీమ్ పిలుపునిచ్చారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

**సూర్య హుజురాబాద్**



దేశ మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలతో ప్రజలకు, ముఖ్యంగా పేదలకు న్యాయం జరిగిందని అన్నారు. దేశానికి ఆమె చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు.

**సూర్య రామడుగు**



రామడుగు మండలంగోపాల్ రావుపేట బస్టాండ్ లో జాతీయ జెండా ఆవరణలో మహనీయులు శ్రీ సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమము ధర్మ జాగరణ సమన్వయ విభాగమురామడుగు వారి ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమములో పాకాల రాములు గౌడ్ బుర్ర సాయిలు గౌడ్ ఎడవెల్లి మహిపాల్ రెడ్డి రాజిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేడుకలకు హాజరైన సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు..

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిమ్మల శ్రీనివాస్ కుమార్తె నూతన వస్త్రలంకరణ కార్యక్రమం తో పాటు వెలిచాలగ్రామానికి చెందిన నేరెళ్ల లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్ కుమారుని వివాహ మహోత్సవానికి హాజరై దంపతులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డిమాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు..

## ఓదెల కేజీబీవీ నీ సందర్శించిన జడ్జి ,డి గణేష్.

**సూర్య ఓదెల**

ఓదెల కేజీబీవీ పాఠశాలను జూనియర్ సివిల్ జడ్జ్ డి గణేష్ శుక్రవారం రోజు సందర్శించారు. ఇందులో భాగంగా జడ్జి విద్యార్థినులతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డార్మెటరీ పనులు వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ఇంజనీర్ కు తెలిపారు. ఈ సందర్భంలో భాగంగా పాఠశాలలో ఎస్ ఓ జ్యోతి పాఠశాల అధ్యాపక బృందం సిబ్బంది ఉన్నారు జడ్జి వెంట ఎస్సై, దికొండ రమేష్ ఉన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**సూర్య రామడుగు**



కరీంనగర్ పట్టణం రేకుర్తి 18,19వ డివిజన్లో జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ 150వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశలను గౌరవించి ఆయన ఆశయాలనుకున్న సాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదారి నరేష్అస్తపురం అంజయ్య కుంభాల కిష్టయ్య శ్రీధర్ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## గతం లో లాగ నష్ట పరిహారం విషయంలో మోసం చేయవద్దు

**- తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు**

**సూర్య తిమ్మాపూర్**



మొంథా తుపాన్ వల్ల నష్ట పోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి, బీజేపీ నాయకుల తో శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల తాకిడికి నష్టపోయిన వరి తో పాటుగా ఆరుతడి పంటలు, కూరగాయ పంటలకు కూడా పూర్తి స్థాయిలో నష్టం జరిగినందున ఆయా రైతులకు సంబందించిన పూర్తి వివరాలు నమోదు చేసి ప్రభుత్వానికి నివేదించాలని తహసీల్దార్ ను కోరారు. గతం లో కూడా ఇటువంటి సంఘటన జరిగినప్పుడు ఇస్తామన్నటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా మరోసారి అలాంటి మోసం చేయవద్దని వేడుకున్నారు. 30వేల పైగా పెట్టుబడి పెట్టిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం సరిపోదని అన్నారు.సన్న వరి వేసి నష్టపోయిన వారికి పరిహారం తో పాటుగా బోనస్ కూడా ఇవ్వాల్సిందేనని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ ఎడ్ల జోగిరెడ్డి,మూడం శ్రీలత,ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు, తాళ్లపెల్లి రాజు, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, వేల్పుల ఓదయ్య,ఉప్పులేటి జీవన్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కోతి రాజు,దుర్గుంటి శేఖర్ రెడ్డి,ఎడ్ల భూం రెడ్డి,సిద్ద శ్రీనివాస్, రేగూరి సుగుణాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సింగరేణి లో పలువురు అధికారులకు పదోన్నతులు

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పలువురు అధికారులకు యాజమాన్యం పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మైనింగ్ లో డిజిఎంలు గంగలలితేంద్ర ప్రసాద్(భూపాలపల్లి సేఫ్టీ), ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్(జెవిఆర్ ఓసీపీ-2, కొత్తగూడెం), సీనియర్ అండర్ మేనేజర్ నుండి డిప్యూటీ మేనేజర్ గా గోడిశెల మనోహర్, కామసాని అభిరాం, ఎస్ఈ నుండి డివైజిఎం గా కె.వెంకటరమణ రెడ్డి(ఆర్జీ-3, ఓసీపీ-1 డిజిఎం), సీనియర్ అండర్ మేనేజర్(ఈ-3 టు ఈ-4) నుంచి ఇప్పలపల్లి మధుకర్, ఎల్.మనోజ్ లక్ష్మణ్, ఈఅండ్ఎం ఎస్ఈ నుండి డివైజీఎం గా పామర్ల పైడేశ్వర్, దాసరి రాజశేఖర్, పర్సనల్ ఆర్జీ-2 డిజిఎం పుప్పాల అరవింద్ రావు కు ఎజిఎం గా పదోన్నతులు కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

## అక్రమ నిర్మాణం కూల్చివేత

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధిలో మంథని నుండి కాటారం వెళ్లే ప్రధాన రహదారి లో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని అధికారులు కూల్చివేశారు. పట్టణ శివారులో సర్వేనెంబర్ 314 ప్రభుత్వ భూమిలో మంథని కి చెందిన మాజీ ప్రజా పతినిధి అక్రమంగా నిర్మించిన బిల్డింగును జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో శుక్రవారం ఉదయం కూల్చివేశారు. దీంతో కొంతమంది అక్రమ నిర్మాణదారులు సైతం గుబులు చెందుతున్నారు.

# ప్రభుత్వానికి ఆత్మహత్యాలు చేసుకున్న పిల్లల ఉసురు

**- ప్రత్యర్థుల పై సిట్ వేసే ప్రభుత్వం... - విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ ఎందుకు చేపట్టదు**

**- శ్రీ వర్షిత కుటుంబానికి అండగా ఉంటా - తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**సూర్య, హుజురాబాద్**

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో 110 మంది గురుకులాల్లో చదివే పిల్లలు ఆత్మహత్యలు చేసుకున్నారని, వారిని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి పిల్లల ఉసురు తాకుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మండలం లోని రాంపూర్ గ్రామంలో ఇటీవల వంగర గురుకుల బాలికల పాఠశాలలో చదివే శ్రీ వర్షిత ఆత్మహత్యకు పాల్పడగా ఆమె కుటుంబాన్ని కవిత సందర్శించి పరామర్శించారు. శ్రీ వర్షిత చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వర్షిత తల్లిదండ్రులను ఆమె ఓదార్చి శ్రీ వర్షిత ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ చేతకానితనం వల్ల గురుకులాల్లో చదివే విద్యార్థులు ఆత్మహత్యల కు పాల్పడుతుంటే ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. కానీ ప్రతిపక్షాలపై, ప్రత్యర్థులపై



సిట్ వేసే ప్రభుత్వం ఆత్మహత్యకు పాల్పడిన శ్రీ వర్షిత మృతిపై సిట్ వేసి ఆమె ఆత్మహత్య పై నిజా నిజాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. శ్రీ వర్షిత చదువులో మొదటి ర్యాంకులో ఉన్నప్పుడు ఆమె ఎందుకు ఆత్మహత్య చేసుకుం దో చెప్పకపోవడం దారుణమని అన్నారు. తల్లిదండ్రులకు అమ్మాయి ఫోన్ చేసిన గంటలో గానే ఆత్మహత్యకు పాల్పడడం ఎన్నో అనుమానాలకు దారితీస్తుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని అన్నారు. మంచి భవిష్యత్తు ఉన్న శ్రీ వర్షిత ఆత్మహత్యకు పాల్పడడం ఆమె తల్లిదండ్రులకు తీరని దుఃఖం మిగిలిందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తన నియోజకవర్గంలోని ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఇప్పటి వరకు విచారణ చేపట్టక పోవడం దారుణమని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలు ఎందుకు చని పోతున్నారో తెలుసుకునే అవసరం ప్రభుత్వానికి లేదా...? అని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం విద్యార్థి మృతి పట్ల విచారణ జరపకుండా కుటుంబానికి న్యాయం చేయకపోతే తెలంగాణ జాగృతి స్పందించి ప్రభుత్వం పై న్యాయపోరాటం చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించి పిల్లల ఆత్మహత్యల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్, రూప్ సింగ్, పాకనాటి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అఖండ భారతాన్ని నిర్మించడంలో సర్దార్ పటేల్ కృషి మరువలేనిది

**- బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

స్వతంత్ర రాజ్యాలుగా ఉన్న సంస్థానాలను విలీనం చేసి అఖండ భారతావని నిర్మించడంలో భారత తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి మరువలేనిదని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి కొనియాడారు. భారతదేశ ఉక్కు మనిషి,స్వతంత్ర భారత తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఐక్యత ర్యాలీని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో బతుకమ్మ ఘాట్ నుండి పాత బస్టాండ్ సర్దార్ వల్లాభాయ్ పటేల్ విగ్రహం వరకు ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. అనంతరం



పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత విలువలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో సర్దార్ పటేల్ కృషి మరువలేనిదని అన్నారు. భారత దేశాన్ని ఏకీకృతం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని, దేశ నిర్మాణంలో పటేల్ పాత్ర ముఖ్యమైనదని పేర్కొన్నారు. 500కు పైగా స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన చూపిన అద్భుతమైన చాకచక్యాన్ని గుర్తు చేసుకోవడం గర్వకారణమన్నారు. అప్పటి నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో అంతర్భాగం చేయడానికి ఆయన చేపట్టిన చారిత్రక చర్య ఆపరేషన్ పోలో గురించి నేటి తరాలు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఐక్యత ర్యాలీ ద్వారా పటేల్ చేసిన సేవలను స్మరించుకోవడం గర్వంగా ఉందన్నారు. ఐరన్ మ్యాన్ గా పటేల్ తీసుకున్న చొరవ నేటి భారతదేశానికి ప్రతిరూపమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ తోపాటు వివిధ మండలాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మాగంటి సునీత ను భారీ మెజార్టీతో గెలిపించండి

**- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్.. జివి రామకృష్ణారావు**

**- జూబ్లీహిల్స్ లో ఎన్నికల ప్రచారం**

**సూర్య, తిమ్మాపూర్**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను ఓటర్లు అంతా భారీ మెజార్టీతో గెలిపించా లని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, తిమ్మాపూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల రమేష్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కు మద్దతు గా వారు ప్రచారంలో పాల్గొన్నారు. వివిధ కాలనీలు, వాడల్లో ప్రచారం నిర్వహించారు. మాగంటి సునీత ను ఎమ్మెల్యేగా గెలిపించాల్సిన ఆవశ్యకత ఓటర్ల పై ఉందని తప్పకుండా బీఆర్ఎస్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని బ్రాండ్ ఇమేజ్ ను పెంచిందని ఓటర్లకు వివరించారు. అదేవిధంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ కట్టుబడి పని చేస్తుందని ప్రజలంతా ఆదరించి సునీతను దీవించాలని కోరారు.

## దేశ సమైక్యత మనందరి లక్ష్యం కావాలి

**- హుజురాబాద్ లో భారీ ర్యాలీ**

**సూర్య, హుజురాబాద్**




దేశ సమగ్రత, సమైక్యత మనందరి లక్ష్యం కావాలని, ఆ దిశగా మన ప్రయత్నాలు ఉండాలని హుజురాబాద్ ఆర్డీవో సిహెచ్ రమేష్ బాబు, ఏసిపి వాసంశెట్టి మాధవి లు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 15వ జయం తి ని పురస్కరించుకొని జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో సమైక్యత ర్యాలీ నిర్వహిం చారు. పోలీస్ స్టేషన్ నుండి పట్టణంలోని పురవీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్య, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, టౌన్ సిఐ కరుణాకర్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు, ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి, ఎంఈఓ బి. శ్రీనివాస్, ఎస్ఐ యూనస్ అలీ, డాక్టర్ తులసీదాస్, డాక్టర్ మధు, సుగుణ, మురళీమోహన్, విజేందర్ రెడ్డి, తులసీదాస్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా పటేల్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పటేల్ విగ్రహానికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి పటేల్ చేసిన సేవలు గురించి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వల్లభాయ్ పటేల్ ఆశయాలను, ఆలోచన లను నేటి యువత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాముల కుమార్, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, నాయకు లు మోడెపు వినయ్, ముప్పు మహేష్, నరెడ్ల చైతన్య, కేసిరెడ్డి విజేందర్ రెడ్డి, రావుల భాస్కర్ రెడ్డి, పున్నం చందర్, పెరుమాండ్ల దేవగౌడ, పెరు మాండ్ల కోటి, శ్యామ్, పైళ్ళ వెంకట్ రెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, శ్రీనివాస్, సంజీవ రెడ్డి, వెంకటేష్, తాళ్లపల్లి హరీష్ పాల్గొన్నారు.

## శ్రీ వర్షిత కుటుంబానికి న్యాయం చేయాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్:**



ఇటీవల ఆత్మహత్య చేసుకున్న గురుకుల విద్యార్థి శ్రీ వర్షిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని పలువురు ఎమ్మార్పీఎస్, బిఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ వర్షిత కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్, బిఎస్పీ నాయ కులు వేర్వేరుగా పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయకపోతే తాము అండగా ఉంటామని అన్నారు. న్యాయ పోరాటానికి తాము ముందుకు వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జి పల్లె ప్రశాంత్, నాయకులు మారేపల్లి మొగిలయ్య, గిన్నారపు మహేందర్, వేల్పుల మల్లేశం, మంద సమ్మయ్య, రామ్ శ్రీనివాస్, కండె తిరుపతి, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, మారపల్లి శ్రీనివాస్, అంబాల మధురయ్య, దేవునూరి రవీందర్, రాజు, రాజేష్, నాని, మల్లన్న, రొంటాల రాజుకుమార్, వడ్డేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎబివిపి నిరసన

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్‌లో ఎబివిపి ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌ల విడుదల కోరుతూ అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ, రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతోందని, కళాశాలలు మూతపడే స్థితి ఏర్పడిందని విమర్శించారు.వెంటనే బకాయిలు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తం గా ఉద్యమాలు ఉధృతం చేస్తామనిహెచ్చరించారు.కార్యక్రమంలో యోగేష్, బామాండ్ల నందు, విగ్నేష్, వంశీ, ప్రదీప్, అజయ్, సాయి, నిఖిల్, ప్రశాంత్, మురళి, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ లో 2కె రన్

**సూర్య, ఎండపల్లి/వెల్గటూర్**




సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వెల్గటూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2కె రన్ యూనిటీ కార్యక్రమాన్ని ఎస్సై ఉమాసాగర్ ప్రారంభించారు.అంబేద్కర్ సెంటర్ నుండి రైతు వేదిక వరకు టూ కేర్ రన్ చేసి ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు పాత్రికేయులు యువత విద్యార్థులు నాయకులు తదితరులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

**సూర్య, ఇల్లంతకుంట**

భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలుగందుల ప్రసాద్ లు, నాయకులు కలిసి ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని, ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయి ఒదని కొనియాడారు. ఇందిరాగాంధీ గారు దేశానికి అందించిన నిరుపమాన సేవలు



నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకమని తెలిపారు. దేశంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని, బ్యాంకుల జాతీయకరణ, జమీందారీ వ్యవస్థ రద్దు, గరీబీ హటావో వంటి గొప్ప పథకాలతో భారతదేశ అత్యున్నత ప్రధానిగా ఇందిరాగాంధీ నిరూపించుకున్నారని అన్నారు. ఇందిరా గాంధీ భారతదేశ ఏకైక మహిళా ప్రధానమంత్రిగానే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా మహిళలకు స్ఫూర్తినిచ్చే నాయకురాలిగా కూడా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని వెల్లడించారు. ప్రతి మహిళకు ఆమె చూపిన ధైర్యం, అంకితభావం నేటికీ స్ఫూర్తినిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తాట్ల వీరేశం, మచ్చ రాజేశం, అల్లెపు రజినీకాంత్, ఐరెడ్డి సురేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి జమాల్, మండల నాయకులు వర్కోల్ మల్లయ్య, రవి, ఆదిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు వేగవంతం చేయాలి

**- తేమశాతం చూడకుండా ధాన్యం కొనుగోలు చేయాలి**

**- తాజా మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు**

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని మంగళవారం బుధవారం కురిసిన అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల లో తడిచిన వడ్లను ప్రభుత్వం వెంటనే మ్యాచర్ (తేమశాతం) చూడకుండా కొనుగోలు చేయాలని తాజా మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు డిమాండ్ చేశారు 10 రోజుల క్రితం వడ్లు కొనుగోలు కేంద్రాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల లో తూకం వేయలేరని అన్నారు.. అకాల వర్షం కారణంగా వరి ధాన్యం కుప్పలు తడిసినందున వాతావరణం కూడా రైతులను అనుకూలంగా లేదు కాబట్టి తేమశాతం చూడకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులకు నష్టం కాకుండా చూడాలని అదేవిధంగా కలెక్టర్ బాధ్యత తీసుకొని రైస్ మిల్లర్లతో మాట్లాడాలి రైతులు అందరికీ న్యాయం చేసే విధంగా తొందరగా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు

## సర్దార్ వల్లభభాయి పటేల్ జయంతి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో జాతీయ ఎక్తా దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్దార్ వల్లభభాయి జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వాహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్ర పటానికి పూలమాళలు వేసి నివాళి అర్పించారు.భారత ఏక్తా దినోత్సవం పేరుతో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయి పటేల్ భారత దేశ చరిత్రలో "ఉక్కు మనిషి"గా గుర్తించబడ్డారుఅని స్వాతంత్ర్య సమరయో ధుడు, భారత తొలి హెూం మంత్రిగా ఆయన దేశంలోని చిన్న రాష్ట్రాలను ఏకీకృతం చేసి ఒకే భారత్గా మలచడంలో కీలక పాత్ర పోషించారుఅని.దేశ ఐక్యతకు ఆయన చూపిన దృఢ సంకల్పం అందరికీ స్ఫూర్తి అని అన్నారు దేశ ఐక్యత మరియు సమైక్యతకు వారు సందేశాన్ని అందించారుఅని సర్దార్ పటేల్ నిర్ణయం, నిబద్ధత, నిజాయితీకి ప్రతీక. ఆయన చూపిన మార్గం భారత యువతకు శాశ్వత ప్రేరణ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు మేకల పద్మ వంగ మాదవి మాదరి నవ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రేమిడి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్**



కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉప సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మానకొండూరు మండలంలో ఘనంగా జరిగాయి. శుక్రవారం మానకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మానకొండూరు పల్లె మీద రెమిడి శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కోపించారు. నాయకులు శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని అత్యున్నతపదులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## శిల్ప కళాకారులను సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలోని శిల్ప కళాకారులను ఎమ్మెల్సీ జాగృతి చైర్మన్ కల్వకుంట్ల కవిత సందర్శించారు. కొద్దిసేపు శిల్ప కళాకారులు చెక్కిన శిలలను చూసి ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు.. అనంతరం గ్రామంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ శిల్ప కళాకారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు వచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తమను ఆదుకోవాలని శిల్ప కళాకారులు విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు.అలాగే మండల కేంద్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలని గ్రామస్తులు కోరారు. అనంతరం గ్రామ మహిళలతో కాసేపు ముచ్చటించి కొన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి ప్రతినిధులు చంటి శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కల్లలలో దోపిడి యత్నం

**సూర్య - మానకొండూర్**



ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కల్లం నుంచి దొంగలు దోచుకెళ్లే ప్రయత్నం చేశారని మానకొండూర్ సిఐ సంజీవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మానకొండూర్ మండలం రంగపేట గ్రామానికి చెందిన గోపు శ్రీనివాస్ రెడ్డి అనే రైతు ఇటీవల వరి కోసి, అమ్ముకునేందుకు తేమ శాతం రావడానికి పోచంపల్లి గ్రామంలోని ఖాళీ స్థలంలో ఆరబెట్టుకున్నారు. కాగా అర్ధరాత్రి ఆటో నెంబర్ ఏపీ15టిఏ 0946 ట్రాలీ ఆటో ద్వారా మానకొండూరు కు చెందిన షబా జుద్దిన్ మరో వ్యక్తి సహాయంతో ఆటోలో వడ్ల బస్తాలు లోడ్ చేస్తున్న క్రమంలో రైతు టార్చిలైట్ వేయడంతో అక్కడి నుండి వారు పరారయ్యారని తెలిపారు. రైతు గోపు శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రైతు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ధాన్యం ఎక్కడబడితే అక్కడ ఆరబోశామని, ఇలాంటి సంఘటన ఎప్పుడు చోటు చేసుకోలేదని వెల్లడించారు. రాత్రి గనక దొంగతనం జరిగితే తనకు సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వచ్చేదని రైతు ఆవేదన చెందారు.ధాన్యం చోరీ యత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని బాధిత రైతుతో పాటు స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**-చందుర్తి లో రన్ ఫర్ యూనిటీ 2 కె రన్ నిర్వహించిన చందుర్తి పోలీస్‌లు**

**సూర్య చందుర్తి**




భారత ఐక్యతా స్ఫూర్తికి, ప్రజల్లో జాతీయ ఐక్యత సామరస్యం, దేశభక్తి భావం పట్ల అవగాహన కల్పించడమే వల్లభభాయి పటేల్ ఆశయం.150వ పటేల్ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల ఎస్పి బాబా సాహెబ్ మహేష్ గీతే ఆదేశాల మేరకు చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి ఎస్సై జే. రమేష్ ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి అమరవీరుల స్థూపం, అంబేద్కర్ చౌరస్త మీదుగా 2కె రన్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు అథ్లెట్స్, యువకులు, 108 సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వర్షిత కుటుంబానికి న్యాయం చేయాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న గురుకు ల విద్యార్థి శ్రీ వర్షిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని పలువురు ఎమ్మార్పీఎస్, బిఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ వర్షిత కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్, బిఎస్పీ నాయ కులు వేర్వేరుగా పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయకపోతే తాము అండగా ఉంటామని అన్నారు. న్యాయ పోరాటానికి తాము ముందుకు వస్తామని అన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

**కోరుట్ల రూరల్**



పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్పూర్ గ్రామంలో అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శుక్రవారం ఉదయం నాలుగు గంటల ముపపది నిమిషములకు వేద పండితుల సమక్షంలో బ్రహ్మ ముహూర్తంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులతో పాటు ఎన్నమనేని విద్యాసాగర్ రావు ఆర్థిక సహకారంతో నిర్మిస్తున్నట్లు వి డి సి చైర్మన్ కాశిరెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు పట్టాపురపు యాదగౌడ్, జాగిలం భాస్కర్, శ్రీనివాస్. కొండలరావు, చెట్ల మల్లయ్య, అంబటి కరుణాకర్ వి డి సి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన పంట పరిశీలన

**సూర్య పెగడపల్లి**



మండలంలోని రాజారాం పల్లిలో అకాల వర్షంతో నేలకొరిగిన వరి పంటలను తహసిల్దార్ ఆనంద్ కుమార్, ఏవో శ్రీకాంత్, శుక్రవారం తడిసిన వరి ధాన్యం కుప్పలను పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను సంబంధిత అధికారులు అన్ని క్లస్టర్లో పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తారని, తడిసిన రంగు మారిన వరి ధాన్యాన్ని, సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్, లింగంపల్లి మహేష్, మిట్టపల్లి రాజేందర్ రెడ్డి, మంద శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గొర్రెల కాపరి మృతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని గౌరెడ్డి పేట గ్రామ శివారులోని ఎమ్మెస్సార్ ఇటుక బట్టీ సమీపంలో గొర్ల కాపరి దాగటి మల్లేష్ (40 )విద్యుత్ షాక్ తో మృతి చెందాడు.గొర్లు కాస్తున్న క్రమంలో విద్యుత్ తీగలు నేలపై ఉండడంతో అటుగా వెళ్లిన గొర్రెలను మలిపే ప్రయత్నంలో ఇటుక బట్టీలో నిర్లక్ష్యంగా కిందికి ఉన్న విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.. సమాచారం అందుకున్న రూరల్ ఎస్సై మల్లేష్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం పై ఆరా తీశారు. మృతుని కుటుంబీకులు, బంధువులు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతదేహాన్ని అక్కడే ఉంచారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# మహనీయుల ఆదర్శం - మనకు అడవిలోన ఒకదారి

## (విద్యార్థులు యువత కోసం సూర్య ప్రత్యేక కథనం)

జీవితం ఒక విస్తారమైన అడవిలోన ప్రయాణం లాంటిది.ఆ అడవిలో అనేకదారులుంటాయి.కొన్ని వెలుగుకు తీసుకెళ్తాయి. మరికొన్ని దారులు చీకట్లో ముంచేస్తాయి.మనం ఎంచుకునే దారి ఏది సరైనది,ఏది తప్పు అన్నది అర్థం చేసుకోవడం విద్యార్థి దశలో కష్ట సాధ్యం. అలాంటి సందర్భంలో మనకు మార్గదర్శనం చేసే దీప స్తంభాలు మహనీయుల ఆదర్శాలు. మహనీయుల జీవితం అనేది కేవలం చరిత్ర పుటల్లో రాసి ఉంచిన గాథలు కాదు.అవి మనకు దిశా నిర్దేశం చేసే పాఠాలు. మనలో నిబద్ధత కలిగించి, మన కలల కోసం కృషి చేయమని ప్రేరేపించే ఉత్తేజ రకాలు. ముఖ్యంగా విద్యార్థి జీవితం అనేది భవిష్యత్తు పునాది వేయబడే దశ.ఈ దశలో ఎంచుకునే ఆదర్శమూర్తులు, అనుసరించే విలువలు జీవితాంతం ప్రభావితం చేస్తాయి.మహనీయుల జీవితం విద్యార్థుల జీవితంలో ఒక సరైన మార్గాన్ని చూపుతాయి. ఎటు వెళ్ళాలో తెలియని సమయంలో దారి దీపంలా మారుతాయి.మహనీయుల ఆదర్శం విజయానికి పునాది.సత్యం, అహింస,నిజాయితీ అనే విలువలను పాటిస్తూ స్వాతంత్ర పోరాటాన్ని సాగించి బ్రిటిష్ కబంధహస్తాల నుండి దేశానికి స్వాతంత్ర్యాన్ని సిద్ధింప చేశారు మహాత్మా గాంధీ.ఆయన చూపిన మార్గం విద్యార్థుల్లో నిజాయితీ,క్రమశిక్షణ,ధైర్యం, మానవత్వం,నైతిక విలువలు,శీల నిర్మాణం పెంపొందిస్తాయి."ఎరైజ్,అవేక్, స్టాప్ నాట్ టిల్ ద గోల్ ఈజ్ రీచ్డ్ అన్న స్వామి వివేకానందుని ప్రసంగాలు విద్యార్థుల్లో నమ్మకం,ధైర్యం పెంచి వారిలో నిరుత్సాహాన్ని దూరం చేస్తాయి.నేను కూడా సాధించగలను అనే నమ్మకాన్ని పెంపొందిస్తాయి. అణగారిన అట్టడుగు వర్గంలో పుట్టి లెక్కలేని అవమానాలను భరించి,అస్పృశ్యతను ఎదుర్కొని,కష్టాలను దాటుకొని,పేదరికం అధిగమించి విద్యలో పదహారు మాస్టర్ డిగ్రీలను సాధించి ఉత్కృష్ట,శ్రేష్టమైన భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. జీవితంలో ఓర్పు,సహనం, నేర్పు,పట్టుదల,రాజీలేని పోరాటం డాక్టర్ బాబా సాహెబ్ జీవితం నేర్పుతుంది.ఒక సాధారణ చేపల కుటుంబంలో పుట్టి భారతదేశ రాష్ట్రపతిగా అత్యున్నత పీఠాన్ని అధిరోహించాడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం.అగ్ని, పృథ్వి వంటి క్షిపణులను తయారుచేసి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రపంచ ప్రఖ్యాతి గాంచి భారతదేశాన్ని అను శాస్త్ర సాంకేతిక రంగంలో అగ్రరాజ్యాల సరసన నిలబెట్టాడు.కలలు కనండి – ఆ కలలకై కష్టపడండి అంటూ విద్యార్థులకు పిలుపునిచ్చాడు.ఆ పిలుపే కోట్లాదిమంది విద్యార్థులు యువత గుండెల్లో మేలుకొలుపై వెలుగులు నింపుతోంది.



మహనీయుల త్యాగాలు, పోరాట గాథలు తెలుసుకున్న విద్యార్థుల్లో కష్టాలను ఎదుర్కొనే ధైర్యం పెరుగుతుంది.మహనీయుల ఆదర్శం అనుసరించడం ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు,సత్యనిష్ఠ బలపడతాయి.నిజాయితీ, క్రమశిక్షణ అలవాటు అవుతుంది. ఇతరుల కోసం జీవించడం, సమాజం కోసం కృషి చేయడం వంటి స్ఫూర్తి మహనీయుల జీవితాలనుంచి విద్యార్థులు నేర్చుకుంటారు.స మాజ సేవా భావం కలుగుతుంది.విద్య ద్వారానే ఎదిగిన మహనీయుల గాథలు తెలుసుకోవడం వల్ల విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, కృషి పెరుగుతుంది. మహనీయుల దేశభక్తి, స్వార్థరహిత పోరాటం యువతలో దేశం పట్ల గౌరవం,బాధ్యత కలిగిస్తుంది.జాతీయతా భావం బలపడుతుంది. మహనీయులు కష్టసమయంలో తీసుకున్న ధైర్య నిర్ణయాలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి.మహనీయుల ఆదర్శాలు అనుసరించడం ద్వారా యువతలో బాధ్యతాయుతమైన నాయకత్వం,స్ఫూర్తిదాయక దార్శనికత పెరుగుతుంది.అంబేద్కర్ వంటి మహనీయులు ఇచ్చిన సూత్రాల వల్ల విద్యార్థుల్లో సమానత్వం,సోదరభావం బలపడుతుంది.సామాజిక సామానుత్యంపై అవగాహన పెరుగుతుంది. మహనీయులు ఆదర్శం కేవలం వ్యక్తిగత విజయానికి కాదు సమాజ నిర్మాణానికి సైతం పునాది.నిబద్ధతతో పనిచేస్తూ దేశాన్ని పురోగమనంలో నిలుపుతున్న నిజాయితీగల నాయకులు,విజ్ఞానాన్ని పంచే శాస్త్రవేత్తలు ఉపాధ్యాయులు,ప్రాణాలు త్యాగం చేసి స్వాతంత్ర్యాన్ని సిద్ధింపజేసిన సమరయోధులు వీరందరూ మనకు ఆదర్శ మూర్తులే. వీరి ఆదర్శం సమాజాన్ని మంచి దిశగా నడిపే శక్తిగా ఉపయోగపడుతుంది. ఆదర్శం లేని జీవితం నిజంగా ఒక ఎడారి లాంటిదే.ఎడారిలో నీరు లేకపోవడం వల్ల జీవం నిలవనట్లే ఆదర్శం లేని మనిషి జీవితంలో ఉత్సాహం,ఉద్దేశం ఉండవు. విద్యార్థులారా... మీరు ఎంచుకొనే ఆదర్శమే మీ భవిష్యత్తు దిశను నిర్ణయిస్తుంది.మహాత్మా గాంధీ నిజాయితీని, వివేకానంద ఆత్మవిశ్వాసాన్ని,అంబేద్కర్ పట్టుదలను,అబ్దుల్ కలాం కలల్ని మీ హృదయంలో నాటుకోండి. ఆదర్శమూర్తులను అనుసరిస్తే మీ ప్రతి అడుగు విజయానికి దారితీస్తుంది.మీ ప్రతి ప్రయత్నం సమాజానికి వెలుగునిస్తుంది. ఎందుకంటే.... మహనీయుల ఆదర్శం మనకు అడవిలోన ఒక దారి,ఏ ఒక్కరి ఆదర్శం లేని జీవితమే ఒక ఎడారి.




**ముల్కల కుమార్**
స్కూల్ అసిస్టెంట్ సోషల్
యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు
8919422721

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ కమిటీ

# ప్రమాణ స్వీకారం

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామంలోని ఈరోజు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానము కమిటీని ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. చైర్మన్ గా బుర్ర కనకయ్య గౌడ్,కమిటీ సభ్యులుగా..తూముల శ్రీనివాస్,పొట్ట శ్రీనివాస్, గుంటి శ్రీనివాస్, గడ్డం సుగుణ, పూజారి కొప్పున్ సభ్యులు శేషం శ్రీమంత్ చారిలను ఎండోమెంట్ అధికారులు సత్యనారాయణ, శ్రీనివాస్ వారి చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ అధ్యక్షులు సుదగోని లక్ష్మీనారాయణ గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండారి రమేష్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ మేడి అంజయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడి డెవలప్మెంట్ గురించి కమిటీ గ్రామంలో ప్రజలందరిని కలుపుకొని అభివృద్ధి చేయడానికి సహకరించాలని మాట్లాడడం జరిగింది, ఈసందర్భంగా అధికారులు కమిటీ కి శాలువాతో సన్మానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అమీర్, నాయకులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జేజేల సంపత్ ప్రధాన కార్యదర్శి సనగొండ సంపత్, బీసీ సెల్ అధ్యక్షులు సుదగోని పరశురాములు గౌడ్, ఎస్సీ సెల్అధ్యక్షులు పార్నంది కిషన్ , మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జాఫర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోదారి చరణ్ కుమార్,నాయకులు శివాలయం కమిటీ డైరెక్టర్స్ రావుల శ్రీనివాస్ గౌడ్, మారకొండ వెంకటేశ్వర్లు, దుర్గం మధునయ్య, సనగొండ నర్సింహా స్వామి... నాయకులు తాళ్లపెల్లి కిరణ్ గౌడ్, పార్నంది దుర్గయ్య, కొయ్యడ సమ్మయ్య గౌడ్,గుంటి అయోధ్య, సుదగోని శ్రీనివాస్ గౌడ్, రావుల కృష్ణ గౌడ్, గుంటి మధుకర్, పార్నంది రాజయ్య, కొయ్యడ రాములు గౌడ్,కామెర కనుకయ్య, మచ్చ కొమురయ్య, బూడిద శ్రీనివాస్, చిర్ర సమ్మయ్య, సిర్ర లచ్చయ్య, మర్త దత్రాతం, అశోద సురేష్, కొలకాని శేఖర్,ప్రజలు తదితరులు పాలుగోన్నారు. ఈ సందర్భంగా చేర్మెన్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాకు సహకరించిన ఎల్ ఎల్ ఏ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు అందరికి మా కమిటీ ని ఎన్నికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని అన్నారు.



## అంకితభావంతో పనిచేస్తేనే మంచి గుర్తింపు

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తేనే మంచి ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో పనిచేసిన వేగోళపు మల్లయ్య , మోత్కూరి వెంకటేశ్వర్లు పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ మనుగడ కోసం వారు అంకితభావంతో పని చేశారని కొనియాడారు. అనంతరం పదవీ విరమణ పొందిన మల్లయ్య, మోత్కూరి వెంకటేశ్వర్లు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ అనంతరం దంపతులు కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆయురారోగ్యాలతో గడపాలని ఆయన ఆకాంక్షించారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికురాలు, భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.బ,ారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల దుబాల వెంకటేశం,వెంగల లక్ష్మీనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువరైతు మృతి

**సూర్య మేడిపల్లి /భీమారం**



మండలంలోని కమ్మర్ పేట గ్రామంలో యువ రైతులు గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. వివరాలలోకి వెళ్తే భీమవరం మండలంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన చుక్క రాజేశం39 అనే యువరైతు తన వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చి భోజనం చేసిన తర్వాత ఛాతిలో నొప్పిగా ఉందని తెలపడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకుని వెళ్లే క్రమంలో మార్గమధ్యలోనే తుది శ్వాస విడిచారు. మృతునికి భార్య రాజు, కుమారుడు నిఖిల్ 19, కుమార్తె అనూహ్య 6, ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రభుత్వ జూనియర్ కళాశాల సిరిసిల్లలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత విశేషాలను విద్యార్థులకు హిస్టరీ ఉపన్యాసకులు తెలిపారు.ఏక్తా శపథ్ నిర్వహించారు.పటేల్ దేశ ఐక్యత,సమగ్రతను కాపాడటానికి తన జీవితాన్ని అంకితం చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.జాతీయ ఐక్యతా స్ఫూర్తితో దేశ అంతర్గత భద్రతను కాపాడేందుకు కట్టుబడి ఉంటానని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కనక విజయ రఘునందన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సామల వివేకానంద, కేదారేశ్వర్,( శ్రీధర్,కనకయ్య, ఆంజనేయులు, రాజయ్య,అరుంధతి, విజయ,సరోజ,సురేష్,శశిధర్,చంద్రశేఖర్,రాజశేఖర్,శ్రీనివాస్,సుజిత,అధ్యాప కులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సులకు ఆర్జీ-2 ఏరియా పరిధిలోని సింగరేణి ప్రభావిత గ్రామ ప్రజల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి, డిజిఎం(పర్సనల్)పి. అరవింద్ రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్ డిటిపి, మగ్గం వర్క్స్, స్పోకెన్ ఇంగ్లిష్, ఫోటో షాప్, మల్టీమీడియా, జ్యూట్ బ్యాగ్స్ తయారీ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలోని కమ్యూనికేషన్ సెల్ లో ఈ నెల 11వ తేదీ లోగా తమ దరఖాస్తులను అందజేయాలని కోరారు.

# ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యతను తీసుకోవాలి.

**- జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా రన్ ఫర్ యూనిటీ. - కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ ఐక్యత పరుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోలీస్ అధికారులు, విద్యార్థులు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ఐక్యత పరుగు న్యూ బస్ స్టాండ్, ఆర్డీవో చౌరస్తా, ఓల్డ్ బస్ స్టాండ్ మీదుగా మినీ స్టేడియం వరకు కొనసాగింది. అలాగే, జిల్లా వ్యాప్తంగా ఉన్న



అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇదే తరహా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ ""సర్దార్ పటేల్ దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఐక్యత సూత్రధారి. ఆయన స్ఫూర్తితో మనమూ సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలి అన్నారు. ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యతను తీసుకోవాలి" అన్నారు. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం ద్వారా దేశ భక్తిని, ఐక్యతను ప్రజల్లో ,యువతలో జాతీయతా భావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం" అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, సి.ఐ లు రవి, కరుణాకర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రం లో నాచుపెల్లి, పూడూరు గ్రామాల్లో ప్యాక్స్, ఏఎంసి, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు తేమయంత్రాలు ప్యాడి క్లీనర్స్ టార్పలెన్లు సరిపోయినన్ని అందుబాటులో ఉన్నాయా అని తనిఖీ చేశారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు కేంద్రంలో నిర్వాహకులు వివరాలు మద్దతు ధర టోల్ ఫ్రీ నెంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి పంట రుసుము సకాలంలో రైతులు ఖాతాలో జమ అయ్యేలా చూడాలని సూచించారు అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు.రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పంటకు మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి 2389 బి గ్రేడ్ రకానికి 2369 కల్పిస్తుందని రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలని తెలిపారు. ధాన్యాన్ని శుభ్రపరిచి తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు.వరి కొనుగోలు ప్రక్రియలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నంబర్ 18004258187 ను సంప్రదించాలని తెలిపారు.ఈ పరిశీలనలో ఎమ్మార్వో,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పర్సనల్ ఎజిఎం కు జిఎం గా పదోన్నతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి పర్సనల్ ఎజిఎం ఏ.జె.ఏం.మురళిదర్ రావు కు జిఎంగా యాజమాన్యం పదోన్నతి కల్పించింది. అదే విధంగా రిక్యురిమెంట్ సెల్ అండ్ ఎగ్జిగ్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్ సెల్ బాధ్యతలు కూడా అప్పగించారు. జీఎం నికోలస్ పదవీ విరమణ పొందగా మిగతా బాధ్యతలు ఈయనకు అప్పగించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో " సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి" కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "జాతీయ సమైక్యత దినోత్సవం"సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన కార్యక్రమమును ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, కళాశాల ప్రిన్సిపల్ కే వేణు మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఆదర్శం చేసుకోని నాయకత్వ లక్షణాలను పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్ మరియు కళాశాల అధ్యాపకులు,జైపాల్ రెడ్డి, ప్రమోద్, బాలకృష్ణ రెడ్డి, జయశీల, అనిల్, తిరుపతి, నర్సయ్య, సుమన్, శ్యాం కుమార్, దీక్షిత మరియు వాలంటీర్స్, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.





## ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

**సూర్య పెగడపల్లి**

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుపేదలకు అభ్యున్నతికి, అభివృద్ధి పథకాలను అందించిన ఘనత ఇందిరా గాంధీకే దక్కిందని, ఇందిరాగాంధీ హయాంలోనే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పదంలో బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం జరిగిందని, దేశంలో ఆమె చేసిన సేవలను కొనియాడరు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, ఓరగల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, అమీర్ శెట్టి లక్ష్మీనారాయణ, కడారి తిరుపతి, పూసాల తిరుపతి, చాట్ల భాస్కర్, సింగసాని స్వామి, కొత్త శ్రీనివాస్, చెట్ల కిషన్, శ్రీరామ్ అంజయ్య, పన్నాటి నవీన్, ముంజ మధుకర్ గౌడ్, ముంజ మహేష్ సుంకె దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## 231 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో శుక్రవారం పశువుల ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వెటర్నరి డాక్టర్ మాధవ రావు ఆధ్వర్యంలో సక్రమంగా నిర్వహించారు. గ్రామంలోని పశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన అనంతరం మొత్తం 231 పశువులకు టీకాలు వేశామని ఆయన తెలిపారు. గాలికుంటు వ్యాధి వ్యాప్తిని అరికట్టడం కోసం రైతులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని మాధవరావు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అమర్ ఖాన్, అజహర్, గోపాలమిత్రలు శ్రీనివాస్, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలో భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, దివంగత మహానేత ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## శంకరపట్నంలో ఘనంగా జాతీయ సమైక్య దినోత్సవం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల ంలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సమైక్య దినోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ ఐక్యత కోసం నిర్వహించిన 2కే రన్‌కు ప్రారంభ సూచన ఇచ్చారు. యువత దేశ ఐక్యత, సోదరభావం, సమాజ అభివృద్ధి పట్ల కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొని దేశ సమైక్యత పట్ల సంకల్పం వ్యక్తం చేశారు.

## కోనరావుపేటలో 2 కే రన్ ర్యాలీ

**సూర్య కోనరావుపేట**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండల కేంద్రంలో 2కే రన్ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ వద్ద సీఐ వెంకటేశ్వర్లు 2 కే రన్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... దేశ సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.దేశ ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా 2 కే రన్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, మండల యువకులు, ప్రజలు, బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ,తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో కోనరావుపేట కాంగ్రెస్ నాయకులు

**సూర్య కోనరావుపేట**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార వేగం పెంచింది. పార్టీ అభ్యర్థి విజయానికి రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు కసరత్తు ప్రారంభించారు. ఈ క్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ చేరుకుని ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో జూబ్లీహిల్స్ పరిధిలో డోర్ టు డోర్ ప్రచారం చేపట్టారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవాలి. ప్రజల ఆశలు తీర్చే నాయకత్వం కాంగ్రెస్‌కే సాధ్యంమని అని పేర్కొన్నారు. కోనరావుపేట మండల కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం సమష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, నాగభూషణం,సీనియర్ నాయకులు నాలుక సత్యం, కర్రోళ్ళ భాస్కర్, బొర్ర రవీందర్, భాస్కర్ రావు,ఉప్పుల గంగయ్య కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యంతో రైతుల ఆవేదన

**- వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ నాయకుల డిమాండ్**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల వ్యాప్తంగా వర్షాల కారణంగా అనేకమంది రైతుల ధాన్యం తడిసి నష్టపోవడం పట్ల బిఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని వట్టిమల్ల, వట్టిమల్ల గొల్లపల్లి,గోవిందారవుపేటకమ్మరిపేట తండా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డుల్లో కొనుగోలు కేంద్రాలు వేగంగా ప్రారంభించి, తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ గోపు పర్శరాములు,సూర్య నాయక్, నాయకులు జగన్, దేవరాజు,ప్రవీణ్, రైతులు ఉన్నారు.

## ధర్మారం పోలీసుల అద్వర్యం లో 2కె రన్

**సూర్య ధర్మారం**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదినం సందర్బంగా స్థానిక ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ అద్వర్యం లో ధర్మారం మండల కేంద్రం లోని సాయి మణికంఠ స్కూల్ నుడి 2కె రన్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో స్థానిక పోలీసులు. నాయకులు ప్రజలు పాల్గొన్నారు.